WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana
విశ్వ
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి : 1
సంచిక : 76
గురువారం
21.11. 2024



ఒరిగిపోయిన
## భవనం

- ప్రమాదం జరక్కుండా కూల్చివేతలు
- పరిహారంచెల్లించి కూల్చాలన్న ఓనర్

02



02

గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన
## హామీలు

- హిమాచల్ సర్కార్ తీరుపై కేటీఆర్ విమర్శలు



కాంగ్రెస్ నేత చిదంబరానికి
హైకోర్టులో
## ఊరట

- జనవరి 22కి వాయిదా

03

చిల్లరగా మాట్లాడుతున్న
## రేవంత్

సిఎం అన్న విషయం మరచి మాటలా

అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి వచ్చారు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



03

# చలి పంజా



- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్‌వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

**హైదరాబాద్,నవంబర్ 20 :** హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో 8 రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే

ప్రభుత్వ పాఠశాలలో
# ఫుడ్‌పాయిజన్



- వాంతులు, విరేచనాల బారిన పడిన విద్యార్థులు
- మాగనూరి జడ్పీ హెచ్ ఎస్‌లో ఘటన
- పలువురి పరిస్థితి విషమం
- ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు
- ఘటనపై హరీశ్‌రావు ఆగ్రహం

02



## యాదాద్రి ఆలయ గోపురాలు స్వర్ణమయం

03



02

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై
## హైకోర్టు విచారణ

26వ తేదీకి కోర్టు వాయిదా

ట్రక్కులకు నిప్పు పెట్టిన
## మావోయిస్టులు

- ట్యూబ్ కోల్ ప్రాజెక్టు పనులు సాగాలంటే చర్చలు జరపాలని కరపత్రాలు
- జార్ఖండ్‌లోని లతేహర్ జిల్లాలో ఈ ఘటన

02





## నువ్వెంత చేశావో.. నేనెంత చేశానో
# చర్చిద్దామా?

వచ్చే దమ్ముందా కెసిఆర్!

- వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ ఫామ్‌హౌజ్
- అందరి లెక్కలు తీస్తున్నాం.. భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**వేములవాడ,నవంబర్ 20 :** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని

భూసేకరణ కుట్రలో కెటిఆర్ ఊచలు
## లెక్కించాల్సిందే

- లగచర్లలో అధికారులపై దాడులు
- అభివృద్దిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్
- భూసేకరణ లేకుండా అభివృద్ధి అసాధ్యం
- వేములవాడ సభలో రేవంత్ వ్యాఖ్యలు





పట్నం నరేందర్‌రెడ్డి
# టెర్రరిస్టా?

- కేటీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు?
- ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?
- నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

02

## కలుపుమొక్క కాదు.. కెసిఆర్ కల్పవృక్షం

- అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి
- వరంగల్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

02





## ట్రక్కులకు నిప్పు పెట్టిన మావోయిస్టులు

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని కరపత్రంలో పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్, నవంబర్ 20 :** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## కలుపుమొక్క కాదు.. కల్పవృక్షం

**మహబూబ్‌నగర్,నవంబర్20:** సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమి కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.




## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

### హిమాచల్ సర్కార్ తీరుపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, నవంబర్ 20 :** గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతుందన్నారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

# నువ్వెంత చేశావో.. నేనెంత చేశానో చర్చిద్దామా?

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా? అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది



నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ ఊచలు లెక్కించాల్సిందే

**వేములవాడ,నవంబర్ 20 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభివృద్ధికి అడ్డుపడుతోందని.. లగచర్లలో కొందరిని ఉసిగొల్పి కలెక్టర్, అధికారులపై దాడులు చేయించాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డి కూడా మొలవని భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నా సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తే.. రౌడీ మూకలను తయారు చేసి కలెక్టర్‌ను, అధికారులను కొట్టారు. కేసులు కడితే ఎందుకు కేసులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్, హరీష్‌రావు వైఖరిని కేసీఆర్ సమర్థిస్తున్నారా.. చెప్పాలన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం మీ ప్రభుత్వ హయాంలో భూ సేకరణ చేయలేదా, అలాగే ఇప్పుడు మేం కొడంగల్‌లో భూసేకరణ చేస్తే మీ కడుపు మంట ఎందుకని నిలదీశారు. గ్రామాల్లో మనకు ఉన్నా ఆత్మ గౌరవం భూమి అనే విషయం నాకు తెల్వదా.. కానీ భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేస్తారు..? అభివృద్ధి జరగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి. భూ సేకరణలో భూమి కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ల్యాండ్ రేట్‌కు మూడు రెట్లు పెంచి పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించా. కేటీఆర్ ఉరుకులాటను గమనిస్తూనే ఉన్నా.. ఇంకా ఎంత దూరం ఉరుకుతారో చూస్తా. భూ సేకరణలో కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హాట్ కామెంట్స్ చేశారు.

## పట్నం నరేందర్‌రెడ్డి టెర్రరిస్టా?

**హైదరాబాద్, నవంబర్ 20:** లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలపై రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైనట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావంపై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయిం చింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయణ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైద రాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన రిమాం డ్‌ని సవాల్ చేస్తూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.



## చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

**హైదాబాద్, నవంబర్ 20 :** ప్రముఖ విద్యావేత్త, పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా ఆయకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు నేరుగా అయయను కలసి శుభాకాంక్షలు తెలిపాఉ. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉదయం పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్యను ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు విద్యార్థులు తెలంగాణకుచెందిన ప్రముఖులు చుక్కాకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఒరిగిపోయిన భవనం

**హైదరాబాద్, నవంబర్ 20 :** నగరంలోని గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేత చేటపట్టారు. చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేస్తున్నారు. అయితే పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రి ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పూర్తిగా డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు రిపోర్టు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల ప్రక్రియను మొదలుపెట్టారు. గతంలో బహదూర్‌పూరా, జీడిమెట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరగడంతో జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు 50 గజాల్లో ఐదు అంతస్తుల్లో భవనం నిర్మించడంపై జీహెచ్ఎంసీ సీరియస్ అయ్యింది. 60శాతం పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. సెట్ బ్యాక్ లేకుండా పిల్లర్లు తవ్వడం వల్లే పక్కనే ఉన్న ఐదంతస్తుల భవనం ఒరిగినట్లు నిర్ధారించారు. అనుమతి లేకుండా సెల్లార్ తవ్విన యజమానిపై కేసు నమోదు చేశారు. కాగా.. బిల్డింగ్ ఒరిగిపోవడంపై భవన యజమాని స్వప్న మాట్లాడుతూ.. పక్కన కొత్త నిర్మాణం చేసేవాళ్ళు సరిగా పిల్లర్ గుంతలు తీయకపోవడంతో తమ బిల్డింగ్ కుంగి పోయిందన్నారు. అధికారులు మాత్రం తమ బిల్డింగ్ కూల్చుతామంటున్నారన్నారు. మాకు న్యాయం చేసిన తర్వాత మా బిల్డింగ్ కూల్చాలి. ఊర్లో ఉన్న ఆస్తులు అమ్ముకుని ఇక్కడ ఈ బిల్డింగ్ కట్టుకున్నాము. పక్కన కన్‌స్ట్రక్షన్ వాళ్ళు చేసే తప్పు వల్ల మా బిల్డింగ్ కూలుస్తున్నారు' అంటూ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. గత రాత్రి హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనం ఉన్నట్టుండి పక్కకు ఒరిగిపోయింది. భవనాన్ని చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే భవనంలో ఉన్న వారికి సమాచారం ఇవ్వడంతో వారంతో భయంతో బయటకు పరుగులు తీశారు. ఒరిగిన బిల్డింగ్ పక్కనే ఇంకో నిర్మాణం చేపట్టగా.. పెద్ద పెద్ద గుంతలు తీయడంతో భవనం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని భవనాన్ని పరిశీలించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బిల్డింగ్‌లో ఉన్న వారిని హుటాహుటిన ఖాళీ చేయించేశారు. భవనం ఒరిగిన విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు అక్కడకు చేరుకున్నారు. అలాగే పలువురు ఒరిగిన భవాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ వార్త ఒక్కసారిగా వైరల్‌గా మారిపోయింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్

**మహబూబ్‌నగర్, నవంబర్ 20:** నారాయణపేట్ జిల్లా మగనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది అస్వస్థకు గురవ్వడం కలకలం రేపింది. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తుండగా విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు చేసుకొని అస్వస్థకు గురయ్యారు. నారాయణపేట్ జిల్లా మగనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 25 మంది అస్వస్థకు గురవ్వడం కలకలం రేపింది. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తుండగా విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు చేసుకొని అస్వస్థకు గురయ్యారు. దీంతో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు.. విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీళ్లలో కొందరికీ ప్రాథమిక చికిత్స అందించి వాళ్లకు ఇళ్లకు పంపించారు. మరో 9 మంది విద్యార్థులకు మెరుగైన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే వీళ్లలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. మరికొందరికీ పాఠశాల వద్దే చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు విద్యార్థుల ఆరోగ్య



పరిస్థితిపై ఆరా తీశారు. మరోవైపు ఈ ఘటనపై పోలీసులు.. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. "ఇవి గురుకులాలా లేక నరక కుపాలా అంటూ ధ్వజమెత్తారు. పాఠశాలల లేక ప్రాణాలు తీసే విషయ వలయాలా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి గిరిజన గురుకులంలో కూడా ఓ విద్యార్థిని ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్య పాలై 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతంటూ పేర్కొన్నారు. అలాగే బుధవారం నల్లగొండ జిల్లాలో ఓ విద్యార్థి పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు నేర్చుకోవడం కాదు, ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితికి తీసుకొచ్చిందని విమర్శించారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# సిరిసిల్ల జిల్లాపై సిఎం వరాల జల్లు

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**వేములవాడ,నవంబర్20 :** రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేసారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేసారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేసారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేపట్టారు. రూ.235 కోట్లతో




4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేసారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేసారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేసారు. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేములవాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

# రుణమాఫీ మాట తప్పిన రేవంత్ రెడ్డి: హరీష్ రావు

**వారధి న్యూస్ - ఆత్మకూరు :** కురుమూర్తి స్వామి ఆలయాన్ని దర్శించిన అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామిపై ప్రమాణం చేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పారని తీవ్ర విమర్శలు చేశారు. "రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని దేవుడి మీద ఒట్టు పెట్టి మాట ఇచ్చి ఇప్పుడు మాట తప్పారు. పాలన చేయలేక పోయి ప్రజలను మోసం చేస్తున్నారు. ఫ్రస్ట్రేషన్లో తిట్ల పురాణం మొదలుపెట్టిన రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ, విషయం తక్కువ" అని హరీష్ రావు విమర్శించారు. తెలంగాణకు కేసీఆర్ చూపించిన అభివృద్ధిని గుర్తుచేస్తూ, "2014 నాటికి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, ఇప్పుడు కోటి 59 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ఇది కేసీఆర్ కృషి ఫలితం. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టుల ద్వారా పాలమూరు జిల్లాలో 6.5 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కానీ రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో రైతులు రుణమాఫీగానీ, ధాన్యం మద్దతు ధరగానీ పొందలేకపోతున్నారు" అన్నారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న చర్యలను గుర్తుచేస్తూ, "మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణతో భూగర్భజలాలు పెరిగాయి. రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా



రైతులకు మేలు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. కానీ, కాంగ్రెస్ పాలనలో రైతులకు ఏమి మిగిలిందో చూపించండి" అని ఆయన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి మాటల్ని "అబద్ధాల వేట"గా అభివర్ణిస్తూ, "కేసీఆర్ గొప్పతనాన్ని తమదిగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రుణమాఫీ పేరుతో చేసిన మాట తప్పిన రేవంత్ రెడ్డి, ప్రజల సమస్యల్ని విస్మరించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో విఫలమయ్యారు. మద్యం అమ్మకాలపై మాత్రమే దృష్టి పెట్టారు" అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధిపై కూడా వ్యాఖ్యానిస్తూ, "కేసీఆర్ సారథ్యంలో 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టులు పూర్తయ్యాయి. కాంగ్రెస్, టీడీపీ హయాంలో వలసల జిల్లాగా మారిన పాలమూరుకు నీటిని అందించిన ఘనత కేసీఆర్ దే" అన్నారు. అఖండ అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వం అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. "మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈసారి బీఆర్ఎస్ 100 సీట్లతో విజయం సాధిస్తుందని నమ్మకం" అన్నారు.

# యాదాద్రి ఆలయ గోపురాలు స్వర్ణమయం

## బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం

**యాదాద్రి, నవంబర్ 20:** ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం త్వరలో కొత్త రూపు సంతరించుకోనున్నది. దేవాలయ విమానం గోపురం స్వర్ణమయం కానున్నది. ప్రధాన ఆలయ దివ్య విమాన గోపురానికి బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం చుట్టింది. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. మహా కుంభ సంప్రోక్షణ తర్వాత సీఎం కేసీఆర్ లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని, అందుకు భక్తులందరిని భాగస్వామ్యం భావించారు. మహా కుంభ సంప్రోక్షణ తేదీ ప్రకటించిన రోజే మాజీ సీఎం కేసీఆర్ సహా 22 కిలోల బంగారం ఇచ్చే దాతల వివరాలు ప్రకటించారు. యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య విమాన గోపురాన్ని బంగారు తాపడం కోసం మొదటగా తన కుటుంబం నుంచి కిలో 16 తులాల బంగారం విరాళంగా ప్రకటించారు. కుటుంబంతో కలిసి వచ్చిన కేసీఆర్ కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందజేశారు. ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 127 కిలోల బంగారు తాపడం కోసం రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. స్వర్ణ తాపడానికి ఆశించినట్లుగా దాతల నుంచి స్పందన రాలేదు. దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై సమీక్షించారు. ఆలయ హుండీల ద్వారా వచ్చిన 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు స్వర్ణ తాపడం పనులను అప్పగించారు. స్వర్ణ తాపడం కూలి పనులకు అవసరమైన ఏడు కోట్ల మొత్తాన్ని దేవస్థానం చెల్లిస్తుంది. దివ్య విమాన గోపురానికి అమర్చే బంగారు రేకులను చెన్నై నుంచి ఆలయానికి తరలించారు. బంగారు రేకులను ప్రధాన ఆలయంలో అర్చకులు, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు.

# చిల్లరగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్

- సిఎం అన్న విసయం మరచి మాటలా
- అబద్దాలు,మోసాలతో అధికారంలోకి వచ్చారు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్, నవంబర్ 20 :** సీఎం అనే విషయాన్ని మరిచిపోయి రేవంత్ రెడ్డి చిల్లరగా, చీటర్‌గా మాట్లాడుతున్నారని విమ-ర్శలు మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు. తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో టిడిపి ఎమ్మెల్యేలందరం రాజీనామా చేస్తే... రేవంత్‌రెడ్డి తప్పించుకొని తిరిగారని ఆరోపించారు. రేవంత్ మినహా తామంతా టీడీపీలోనే ఉంటూ తెలంగాణ కోసం చంద్రబాబుపై పోరాటం చేశామని గుర్తు చేశారు.



ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అబద్దాలు, మోసాలు, తప్పుడు ప్రమాణాలతో అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. హనుమకొండలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దయాకర్ రావుతోపాటు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కాళోజీ నారాయణరావు గురించి గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి ఏ రోజైనా కలిశారా, పరిచయం చేసుకున్నారా అని నిలదీశారు. ఉద్యమం కోసం అనేకసార్లు కాళోజీని కేసీఆర్ కలిశారని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి ఎమ్మెల్యేలు అప్పట్లో పోరాడితే రేవంత్ రెడ్డి తప్పించుకుని వచ్చారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాక్షసుడు అంటూ రేవంత్ మాట్లాడారని,ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం పోరాడే రాక్షసుడని కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం దేనికైనా తెగిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి తరిమిస్తే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సంవత్సర కాలంలో మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కన పెడితే రేవంత్ బంధువులు కోటీశ్వరులు అవుతున్నారని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏమి అమలు చేశారో చెప్పాలన్నారు. మహిళలకు 2500 నగదు, తులం బంగారం ఏమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక గంజాయి మొక్క అని దాన్ని పీకేయడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారని కామెంట్ చేశారు. ప్రజా విజయోత్సవ సభకు ఎంతమంది మంత్రులు వచ్చారు అని దయాకర్ రావు గుర్తు చేశారు. సభకు మంత్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రాలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ల్యాండ్ మాఫియా అని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు అమ్మ అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సభ ఒక వంచన సభ అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి మండిపడ్డారు. నాలుగు లక్షల 25 వేల కోట్లు అప్పుచేసిన కేసీఆర్ వనరులు సృష్టించారని అన్నారు. రేవంత్ రెడ్డి 11 నెలల కాలంలో 85 వేల కోట్లు అప్పు చేశారని ఇలా అప్పు చేసి ఏ పథకాన్ని అమలు చేయకుండా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదన్నారు. వరంగల్ సభతో రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నట్టు కొడంగల్‌లో కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అధికారులను ప్రజలు తొక్కుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తు న్నారని రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ పౌరుషంతో మహిళలు తిరగబడతారని చెప్పారు. అల్లుడు కోసం ఫార్మసిటి, అన్నదమ్ముల కోసం ఫోర్త్ సిటీ కట్టబెట్టారని రెడ్డి ఆరోపించారు. అదానితో కుమ్మక్కై వియ్యంకునికి ప్రాజెక్టులు కట్టబెడుతున్నారాన్నారు.

# కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

## జనవరి 22కి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 20 :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

# వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

## హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు

## హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

**హైదరాబాద్,నవంబర్ 20 :** హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, %దీనజూా%లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిపాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించాలి



## ఇందిరా మహిళా శక్తి లక్ష్యాం చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీనిధి అధికారులు, డిపిఎంలు, ఏటీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం అమలు తీరుపై శ్రీనిధి అధికారులు, డీపీయంలు, ఏపియంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యక్తిగత, గ్రూప్‌ల వారీగా మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని వెల్లడించారు. ఆయా యూనిట్స్ ఏర్పాటుపై మహిళా సంఘాల బాధ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినెలా టార్గెట్ నిర్ణయించి, ముందుకు వెళ్లాలని కలెక్టర్ అధికారులను లఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 10,960 స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని,జిల్లాలో వ్యక్తిగత ఇందిరా మహిళా శక్తి యూనిట్ల లక్ష్యం రుణం రూ 435.06 కోట్లు కాగా, ఇప్పటిదాకా 2958 సహాయక సంఘాల సభ్యులకు యూనిట్స్ గ్రౌండింగ్ అయ్యాయని, రూ 238.46 కోట్ల రుణాలు అందించామని కలెక్టర్ తెలిపారు. నెలవారీగా టార్గెట్లను నిర్ణయించి జిల్లా టార్గెట్ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళలకు ఉన్న నైపుణ్యంతో కూడిన వ్యాపారాలను ఎంచుకొని వ్యాపారాలలో లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, శ్రీనిధి అదనపు పీడీ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

- ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి ఈనెల 30వ తేదీ వరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తుల ప్రక్రియ.
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**వారధి న్యూస్,రంగారెడ్డి బ్యూరో:** జిల్లాలో పదివేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి ఈనెల 30వ తేదీ వరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంఈఓలు, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,,ఏఈఓ లు క్లస్టర్ కు 200 ఎకరాల లక్ష్యంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించాలని అన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 1590 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగులో ఉందని, ఆయిల్ ఫామ్ పది వేల ఎకరాల్లో సాగు చేస్తే మన జిల్లాకు కంపెనీ వస్తుందని అన్నారు.ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా మొక్కలు నాటడం, మొక్కల పెంపకం కూడా చేపడుతున్నారని అన్నారు.ఈ నెల 21 గురువారం నుండి జిల్లాలోని హాస్టల్స్ పాఠశాలలు,హాస్పిటల్స్ లో ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ వారం రోజులపాటు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మొత్తం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి గ్రాస్ కటింగ్ మిషన్లను కొనుగోలు చేసి ఎలాంటి గడ్డి పిచ్చి మొక్కలు లేకుండా ఈ డ్రైవ్ చేపట్టాలని అన్నారు.ఆ తదుపరి జిల్లా ప్రత్యేక అధికారులు ప్రతి హాస్టల్లో హాస్పెటల్ లో, పాఠశాలలో పరిశుభ్రతల పై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.జిల్లాలోని పాఠశాలలో హాస్టల్స్ లో హాస్పిటల్స్ లో ముందస్తు అనుమతి లేకుండా అధికారులు సిబ్బందికి గైర్హాజరు అయితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.తదుపరి ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలవరీల శాతం తక్కువగా ఉన్నందున దాన్ని అధిగమించేందుకు డాక్టర్లు సిబ్బంది కృషి చేయాలని అన్నారు.గర్భిణీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని,అదే విధంగా అవసరమైన మందులను అందజేయాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు,చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్లో ఓ పి ఎం ఎస్ వివరాలు నమోదు చేసే పక్కాగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు ధాన్యం తరలింపును వెంటనే చేపట్టాలని ఏఈవోలు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని

కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే

- పని భద్రత కనీస వేతనాల అమలు ప్రభుత్వాల బాధ్యత
- కార్మికవర్గం తిరగబడితే పాలకులు మెడలు వంచక తప్పదు
- సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- ముగిసిన ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులు

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** దేశంలో రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి పోరాట ఫలితమేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం సింగరేణి రుద్రంపూర్ ఏరియా కమ్యూనిటీ హాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సభకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పనిభద్రత కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు యాజమాన్యాల భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కార్మికులు సమిష్టి ఉద్యమాలు పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని నూతన హక్కులు సాధించుకోవాలని అందుకు కార్మికులను ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాద్యత ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఐటీయూసీని జిల్లాలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరజాతి ప్రసాద్, వట్టికొండ మల్లికార్జున్ రావు, గొనె మని, దేవరకొండ శంకర్, వేల్పుల మల్లికార్జున్, తోట రాజు, రాంచందర్, బండి నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, బంధం నాగయ్య, కాటూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

- డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన ధర్మసమాజ్ పార్టీ



**వారధి న్యూస్, షాద్ నగర్:** పేద,మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ,ఎస్టీ, ఇతర వెనుక బడిన కులాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఫరూఖ్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ,,,తెలంగాణ రాష్ట్రంలో 90% పైన పేద, మధ్యతరగతి వర్గాలైన ఎస్సీ ,ఎస్టీ %ఽ% ఈబిసి ప్రజలు ఉన్నారు. అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయన్నారు.నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి,ఇల్లు.ఈ '5' సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖ: సంతోషాలతో, శాంతి,సామరస్యాలతో జీవిస్తారని అంటున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ఉంచుతున్నం**

1. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలి.
2. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి,సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ,ప్రాణాలను కాపాడాలి. ప్రతీ గ్రామంలో 'ఆధునిక హాస్పిటల్' నిర్మించాలి.
3. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి, వారి అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలి, తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి.
4. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి.
5. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి.

ఈ '5' పథకాలకు "పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షీరాం" లపేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలుగా బ్రతుకుతున్న ఎస్సీ ,ఎస్టీ ఈబి సి ప్రజల జీవితాలలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మార్పుని తీసుకురావాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ '5' డిమాండ్స్ చేస్తున్నారు.ఈ 5 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా మన 90 శాతం పేద,మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ ఈబి సి ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనీ చెన్నయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోకన్వీనర్స్ హైమద్ పాషా లాలయ్య ముదిరాజ్ ఫరూఖ్ నగర్ మండల నాయకులు శివ శ్రీశైలం యాదయ్య శివకుమార్ కృష్ణ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ సైదులు యాదయ్య పాల్గొన్నారు.



## పెబ్బేరు గోదాములో అగ్నిప్రమాదం: 7 నెలలైనా నేరస్తులు లేని ట్రాక్?

**పోలీసుల నిర్లక్ష్యంపై బీసీ పొలిటికల్ జేఏసీ ఆగ్రహం**

**వారధి న్యూస్, పెబ్బేరు :** పెబ్బేరు మార్కెట్ గోదాములో 7 నెలల క్రితం చోటుచేసుకున్న అగ్నిప్రమాదానికి నేరస్తులు ఇప్పటివరకు పట్టుబడకపోవడం పై బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు. బుధవారం ఆయన ఘటనాస్థలిని పరిశీలించి, ఈ ఘటనకు సంబంధించి అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.

**విలువైన గన్నీ బ్యాగుల మాయం:**

రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటన ప్రకారం, గోదాంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు నిల్వ చేయబడి, అవి పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంతో మూడు గోదాములు కూడా పనికిరాకుండా పోయాయని, వాటి పునరుద్ధరణకు రూ.10 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. అయితే, ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరగలేదని స్పష్టం చేశారు, ఎందుకంటే గోదాంలో కరెంట్ కనెక్షన్ కూడా లేదు.

**దోషుల పట్ల చర్యలేమిటి?**

"గన్నీ బ్యాగులు మాయం చేసేందుకు అగ్నిప్రమాదం ఒక నాటకమా?" అని ఆయన ప్రశ్నించారు. అగ్నిప్రమాదానికి మూడు రోజుల ముందు డీఎస్ఓ సెలవుపై వెళ్ళడం అనుమానాస్పదమని వ్యాఖ్యానించారు. ఈ కేసును పోలీసుల పరిశీలనకు అప్పగించినప్పటికీ, నేరస్తులను పట్టుకోవడంలో పోలీసులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

**సీఎం, డీజీపీకి ఫిర్యాదుల ప్రక్రియ:**

ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డితో పాటు సంబంధిత మంత్రులు, డీజీపీ దృష్టికి తీసుకెళతామని, పెబ్బేరు పోలీసుల నిర్లక్ష్యం గురించి ఫిర్యాదు చేస్తామని యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. "ఇలాంటి ఘటనల పై వెంటనే చర్యలు తీసుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి," అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, సితార వెంకటేశ్వర్లు, రాఘవేందర్, యాదగిరి, రమేష్, మ్యాదరి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాకొద్దు

- ధర్మ సమాజ్ పార్టీ వినతి.



**వారధి న్యూస్, ఆత్మకూర్ :** విద్య, వైద్యం, ఉపాది, భూమి, ఇల్లు ఈ ఐదింటిని ఇవ్వండి.ఆత్మకూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 90% శాతం మంది బీసీ,ఎస్సీ,ఎస్టి ఈబీసీ ప్రజలకు విద్య, వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు ఈ ఐదింటిని ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలని మండల తహసీల్దార్ ఎండి చాంద్ పాషా కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఎనుముల శశి మాట్లాడుతూ.. నిరుపేదలైన పేద ప్రజలైన వారికి ప్రభుత్వమే అత్యాధునిక మైనటువంటి ఉచిత వైద్యాన్ని అందించాలని,అర్హతతో కూడినటువంటి ఉపాధిని ప్రజలందరికీ గౌరవప్రదమైన పనిని అందించాలని,ఇల్లు లేని వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇల్లును కట్టించి నిరుపేదలకు అందించాలని,ఒక ఎకరం నీటి సౌకర్యం కలిగినటువంటి భూమిని పేద ప్రజలకు అందించాలని,ఈ ఐదు అంశాల ద్వారానే ప్రజల మౌలిక మార్పు జరుగుతుందని,మాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలు వద్దు ఈ ఐదుగ్యారంటీ లే అత్యవసరంగా అమలు చేయాలని,ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వం ముందు డిమాండ్ చేస్తుంది ఒకవేళ ప్రభుత్వం దీనిపై స్పందించకుంటే పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలకు కూడా సిద్ధపడతామని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ, మండల నాయకులు సాయి కుమార్, స్టీవెన్, యుగేందర్, జాన్, లోకేష్ అనిల్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం దొడ్ల,కొత్తూరులో బిఆర్ఎస్ యూత్ నాయకుడు కుమార్ రాజ్ వాళ్ళ అమ్మ ఇటీవల అమీరిశెట్టి చంద్రమ్మ మరణించడం జరిగింది. ఈరోజు వారి దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు ఎండి ఖాజా పాషా మరియు మండల నాయకులు కుమ్మరి చంద్రబాబు జాడి బోజారావు. కాళ్ల రామకృష్ణ . మాదరి రాంబాబు. పెంచికల లక్ష్మీనారాయణ. మల్యాల నారాయణ మహేష్ వెంకటేష్ మందపల్లి సాగర్. మరియు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధన దిశగా కృషి చేయాలి

- ఇందిరా మహిళా శక్తి ద్వారామహిళలు ఆర్థికంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముదునూరు, పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్, తెలకపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం శ్రీనిధి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది ఏర్పాటుచేసిన యూనిట్లను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సందర్శించారు. ముందుగా పెద్దముద్దునూర్ గ్రామానికి చెందిన సింధు శ్రీనిధి ద్వారా 2,93000 రూపాయలను రుణం పొంది శ్రీ రామ మిల్క్ పార్లల్ యేర్పాటు చేయగా, అదే గ్రామానికి చెందిన జ్యోతి 1,50,000 రూపాయల రుణం ద్వారా సాయి సిరి హార్డ్వేర్ షాప్ , రోజరాణి 150000 రూపాయల రుణం ద్వారా యేర్పాటు చేసిన రవి ఫోటో షాప్ లను కలెక్టర్ సందర్శించి ,వారు షాపులను యేర్పాటు చేయడానికి అయినా ఖర్చు,షాప్ రెంట్,వర్కెస్ ఖర్చు,నెల వారీ ఈఎంఐ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామంలో లక్ష్మి 2 లక్షల 91 వేల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన సాయి శ్రీ కోడిపిల్లల పెంపకం కేంద్రాన్ని సైతం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. అక్కడినుండి తెలకపల్లి మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో వట్టిపల్లి గ్రామానికి చెందిన లలిత శ్రీనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల రుణం ద్వారా శివాయ రిషి రాజశ్రీ కోళ్ల పెంపకం, ఇంకుబేటర్ ద్వారా కోడి తయారీ విధానాన్ని పరిశీలించారు. తెలకపల్లి లోని విజయ లేడీస్ టైలర్స్, డ్రై క్లినిక్ రోలింగ్ సెంటర్, మూడు లక్షల 50 వేల రూపాయల, మానస కమ్యూనికేషన్, హనుమాన్ ప్లెక్సీ సెంటర్, మూడు లక్షల రూపాయల,



శ్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నాగర్ కర్నూలు జిల్లాలో పెరటికోళ్ల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే పనులను స్పీడప్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులను ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సాహకాలను అందించాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట శ్రీనిధి అదనపు పిడి లక్ష్మీనారాయణ, డిపిఎం అరుణాదేవి, డిఆర్డిఏ, శ్రీనిధి అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు వరి ధాన్యం అన్లోడ్ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వారధి న్యూస్, పెబ్బేరు :** బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిళ్ల లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి



కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**రైస్ మిల్లులను సందర్శించిన కలెక్టర్**

పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ



సప్తగిరి ఇండస్ట్రీస్ ను కలెక్టర్ సందర్శించారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఆరా తీశారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం సరిగ్గా ఉంటుందా లేదా అని చెక్ చేశారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపాలని సూచించారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా ట్రక్ షీట్ ఫోటో పంపాలన్నారు.ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపీసి ల ఇంచార్జీలు పాల్గొన్నారు.



# ఆదివాసి గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** ఆదివాసి గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకుంటున్న మహిళలు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఆకర్షించేలా వస్తువులు తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిపి గిరిజన వస్తువుల పేర్లు ఖండంతరాలకు వ్యాప్తి చెందేలా చేసి జీవనోపాధి పొందాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణలో దమ్మక్క లయాబిలిటీ గ్రూప్ గిరిజన మహిళలు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా నూతనంగా నెలకొల్పుకున్న వివిధ రకాల వస్తువుల షాపును తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదేం వీరయ్యతో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేశారు. షాపులోని సబ్బులు షాంపూలు తేనె వెదురుతో తయారు చేసిన వివిధ రకాల కళాఖండాల వస్తువులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల భక్తులు అధికంగా వస్తూ ఉంటారని ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాల పట్ల ఎక్కువ శాతం భక్తులు ఆకర్షితులు అవుతారని వారి అభిరుచిని బట్టి భక్తులకు ఆకర్షించేలా గ్రూప్ మహిళలు ఈ షాపులో వస్తువులు కనువిందు కలిగేలా అమర్చి సరసమైన ధరలకు అమ్మకాలు జరపాలని ప్రస్తుతం ఉన్న సబ్బులు షాంపూలు తేనె వెదు-రుతో తయారుచేసిన కళాఖండాలే కాకుండా భక్తులు కోరిన విధంగా సామాన్లు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా కాలానుగుణంగా దొరికే న్యూట్రిషన్ కి సంబంధించిన ఫలాలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రీతిపాత్రమైన ఇప్ప పూలు తప్పనిసరిగా భక్తులు అధికంగా కొనుగోలు చేస్తారని వాటిని తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించుకున్న ఈ షాపును గ్రూప్ మహిళలు ఐకమత్యంగా ఉండి అమ్మకాలు బాగా జరిపి వృద్ధిలోకి తెచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. డిఎం జిసిసి సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ, మురళి రమేష్, విజయలక్ష్మి, రాజ్ సులోచన, బేబీ రాణి, విజయలక్ష్మి, రాజకుమారి, రమాదేవి, భారతి, మంగ, కృష్ణవేణి, సురేష్, సాయికుమార్, రాజమ్మ పాల్గొన్నారు.



# మేధాన్స్ ప్రైవేటు స్కూల్ బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డీఈఓ గోవిందరాజులు

- విద్యార్థుల భద్రతా పరిరక్షణపై నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ జారీ చేసిన డీఈవో

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** బిజినపల్లి మండల కేంద్రంలోని మేధానుస్ ప్రైవేటు పాఠశాల బస్సు బుధవారం ఉదయం బిజినపల్లి నుండి వట్టెం మీదగా బాజీపూర్ గ్రామానికి వెళ్తున్న వట్టెం సరిహద్దులో ప్రైవేట్ పాఠశాల బస్సును ట్రాక్టర్ ఢీకొనడంతో పాఠశాల బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకు వెళ్లి బోల్తా పడ్డ సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఈఓ గోవిందరాజులు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రమాదానికి గురైన చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై ఫోన్ చేసి తెలుసుకున్నారు. స్థానికులు బస్సు అద్దాలను ధ్వంసం చేసి విద్యార్థులను 108 ద్వారా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు డిఇఓ కు వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు ప్రైవేటు పాఠశాల బస్సు ప్రమాద వివరాలను ఫోన్ ద్వారా డీఈవో వెల్లడించారు. అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలోని మేధానుస్ ప్రైవేటు పాఠశాలను సందర్శించి ప్రమాద సమయంలో బస్సులో కోడుపర్తి గ్రామానికి చెందిన 18 మంది విద్యార్థుల వివరాలను వారి ఆరోగ్య వివరాలను పాఠశాల యాజమాన్యంతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భద్రత సంరక్షణ విషయంలో పాఠశాల యజమాన్యం సరైన చర్యలు తీసుకోకపోవడంతో మేధానుస్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యానికి పాఠశాలను ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలని షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రమాదం పెద్ద స్థాయిలో జరిగినప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడం అదృష్టంగా ఆయన భావించారు. పాఠశాలకు చెందిన మిగితా బస్సులతో పాటు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల రవాణా సదుపాయాలకు వినియోగిస్తున్న ప్రైవేటు బస్సుల కండిషన్, కాలపరిమితి, డ్రైవర్ల ఫిట్నెస్ లపై తనిఖీలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా రవాణా అధికారికి లేఖ రాయనున్నట్లు డిఇఓ ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థుల భద్రతా, పరిరక్షణకు ప్రైవేటు పాఠశాలలు అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. ఆయన వెంట వట్టెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య ఉన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు కాదు



- ప్రజా విఫల పాలన వారోత్సవాలు
- బిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్

**వారధి న్యూస్, వనపర్తి :** కాంగ్రెస్ పార్టీ రైతులను వంచించి, ప్రజలను తప్పుదోవ పట్టించడంలో నిమగ్నమైందని బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఆరోపించారు. వరంగల్ సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "వరంగల్ రైతు డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీల్లో ఒక్కటిని కూడా అమలు చేయలేని కాంగ్రెస్ నేతలు రైతు సమస్యలపై మాట్లాడే అర్హత కోల్పోయారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి కె.సి.ఆర్ గారిని విమర్శించడం, దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది" అని అశోక్ విమర్శించారు.

**రైతుల హక్కుల కోసం కె.సి.ఆర్ పోరాటం :**

రైతుల పక్షాన నిలబడే కె.సి.ఆర్ ప్రభుత్వం, పంటలకు మద్దతు ధర, రుణమాఫీ వంటి కార్యక్రమాల ద్వారా రైతుల జీవితాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. అయితే, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అశోక్ అన్నారు.

**రేవంత్ రెడ్డిపై విమర్శలు :**

రేవంత్ రెడ్డి అబద్ధాలకు, బూతులకు బ్రాండ్ అంబాసిడర్ అని అశోక్ ఎద్దేవా చేశారు. ఆయన అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలలో 11 అంశాలైతే ఒక్కటీ అమలు కాలేదని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి, కళ్యాణ లక్ష్మి, అసరా పింఛన్లు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు వంటి హామీలన్నీ వాస్తవంగా అమలుకావలేదని విమర్శించారు.

**కాళోజీ పేరు ఎత్తే అర్హత లేదు :**

"కాళోజీ గారి పేరును చెప్పడానికి రేవంత్ రెడ్డికి అర్హత లేదు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకులు ఎక్కుపెట్టిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు తెలంగాణకు సేవకులుగా భావించడం హాస్యాస్పదం," అని అశోక్ అన్నారు. కాళోజీ కళాక్షేత్ర నిర్మాణంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

**బిఆర్ఎస్ డిమాండ్లు :**

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది. "రేవంత్ రెడ్డి వంటి నేతలు కేసీఆర్ గారి విజయాలను విమర్శించడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు," అని అశోక్ అన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, మండల యువజన అధ్యక్షుడు చిట్యాల రాము, మాజీ మార్కెట్ డైరెక్టర్ పసుల బాలకిష్టయ్య పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల పిలుపు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సి బాల్ రెడ్డి మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్రంలోని బిజెపి ప్రజా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని నవంబర్ 25 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. 26వ తేదీన జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. దేశంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50% కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి పంట రుణాలను మాఫీ చేయాలని భూసేకరణ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో రైతాంగానికి రైతు భరోసా వానాకాలం యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దుచేసి కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య ,విద్యుత్తు ను ప్రైవేటీకరించ వద్దని గృహాలకు ఇచ్చే ఉచిత విద్యుత్తు 300 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వాలని స్మార్ట్ మీటర్లను పెట్టవద్దని ఆయన కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని రోజు వేతనం 600 ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ బకాయిలు చెల్లించాలని గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. దేశవ్యాప్తంగా అధిక ధరలు తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని మతాల మధ్యన విభజన ఆపి రాజ్యాంగంలో పొందుపరచుకున్న లౌకిక సంప్రదాయాలను కాపాడాలని దళితులు, గిరిజనులు, మహిళలు, చిన్నపిల్లలపై, మైనార్టీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని ఆయన




డిమాండ్ చేశారు సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు రాష్ట్ర కమిటీ సభ్యులు జి లక్ష్మణ్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు సిఐటియు జిల్లా నాయకులు డి ఈశ్వర్ జి అశోక్ దశరథం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## మత్తు పదార్థాల నివారణకై చర్యలు

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు కళాశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలను బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురవ్వడం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్వేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పాఠశాలలు కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాలోని అన్ని స్కూళ్లు కళాశాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా విక్రయించినా వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆ దిశగా పటిష్టమైన ప్రణాళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులకు క్రీడా సామగ్రి అందజేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్



**వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి బుధవారం వనపర్తి జిల్లా పోలీసులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్‌తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని క్రీడామైదానాన్ని ఆయన పరిశీలించారు.

### క్రీడామైదాన అభివృద్ధికి చర్చలు:

క్రీడా మైదాన అభివృద్ధి ప్రణాళికపై చర్చించిన శివసేన రెడ్డి, పోలీస్ మైదానం అభివృద్ధి కోసం తెలంగాణ క్రీడల శాఖ నుంచి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మైదానాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు, సామాగ్రి అందజేస్తామని తెలిపారు.

### పోలీసులకు క్రీడా కిట్ల పంపిణీ:

క్రీడలను ప్రోత్సహించేందుకు, పోలీసు సిబ్బందికి క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ చర్య పోలీసుల క్రీడా చతురతను పెంచేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- **సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష**



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక విద్య వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి, నవభారత్, బీటీపీఎస్ యాజమాన్యాలకు చెందిన ఉన్నతాధికారులు, జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, సీపీఓ సంజీవరావు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే



**వారధి న్యూస్,మహబూబాబాద్ ప్రతినిది :** నర్సింహులు పేట మండలంలోని వంతడుపుల గ్రామంలోని స్టేజి సమీపంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు రైతులకు మేలు చేస్తాయని 500 రూపాయలు క్వింటాకు బోనస్ ఇస్తామని తెలిపారు, రైతు మేలుకోరే రైతులను ఆదుకునే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామి లో ఉన్నదని తెలంగాణలో మరింత అభివృద్ధి చేస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వినయ్ విద్యుత్ ఏ ఈ పాండు తహసిల్దర్ నాగరాజు ఐకెపి సీసీ భీముడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ వ్యవసాయ సహకార సమితి చైర్మన్ రాము బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత చిర్ర సతీష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న యాకయ్య మధు లింగన్న ఉపేందర్ రామన్న గౌడ్ నాగేశ్వర్ అంజి నరేష్ శ్రీను మహిళా సంఘాల నేతలు శశి రేఖ అలివేల మంగమ్మ జయమ్మ పాల్గొన్నారు.



## చదువుపైనే దృష్టి ఉండాలి

- **ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**
- **దుమ్ముగూడెం మండలంలోని ఈఎంఆర్ఎస్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ**

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించి బాగా చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని కాలేజీకి చెడ్డపేరు వచ్చే పనులు మానుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాలలోని రికార్డులను తరగతి గదులను డైనింగ్ హాల్ డార్మెటరీ వంటశాలను పరిశీలించారు. కళాశాలలోని సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ అన్ని గ్రూపుల విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుపై తప్ప వేరే విషయాలపై దృష్టి మరల్చకూడదని కళాశాల తరపున మెనూ విషయంలో కానీ వసతి సౌకర్యాల విషయంలో కానీ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అంతేకానీ చదువు విషయంలో అశ్రద్ధ చేయకూడదని అన్నారు. ఇప్పటి నుంచే మనసులో ఒక గోల్ అనేది అనుకొని బాగా చదివి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా స్థిరపడి మీ తల్లిదండ్రులకు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కళాశాలకు చెడ్డ పేరు వచ్చేలా ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే మీ తల్లిదండ్రులను పిలిపించి కాలేజి నుంచి పంపించి వేయడం జరుగుతుందని ఆయన విద్యార్థిని విద్యార్థులకు హెచ్చరించారు. సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన ఫ్యాకల్టీలు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా సబ్జెక్టులు బోధించాలని బయట వ్యక్తులు ఎవరు కళాశాలలోకి రాకుండా సిబ్బంది చూడాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల పట్ల సంబంధిత ప్రిన్సిపాల్ ప్రత్యేక దృష్టి సారించి వారి యొక్క నడవడికను కదలికలను గమనించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని కళాశాల విషయాలు బయటకు రాకుండా చూడాలని మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతిరోజు వారికి పౌష్టికరమైన ఆహారము అందించాలని అన్నారు. కళాశాలలో ఉన్న పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని చలికాలం నడుస్తున్నందున విషపూరితమైన క్రిమి కీటకాలు బయట సంచరిస్తూ ఉంటాయని రాత్రిపూట ఎవరు బయటకు రాకూడదని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థులు మాత్రం చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు పొందాలని క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పియానో కీబోర్డ్ లో నేషనల్ ప్రైస్ సాధించిన విద్యార్థినికి అభినందిస్తూ ఒక విద్యార్థి నేషనల్ హాకీ టీంలో ఆడాలని కుతూహలంగా ఉందని పిఓ దృష్టికి తీసుకురాగా దానికి సంబంధించిన కిట్టు అందిస్తానని విద్యార్థికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ నాగార్జున రావు కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

- **మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పరామర్శ**



**వారిది న్యూస్ మెదక్ బ్యూరో :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. హవేలీ ఘనాపూర్ మండలం ఫరీద్ పూర్ వద్ద సమీపంలో మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. మండలంలోని జక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రభాకర్, మహేష్ అనే యువకులు చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మాదేవేందర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. చిన్న వయసులో ఇద్దరు మరణించడం చాలా బాధాకరమన్నారు. కుటుంబాలను ప్రభుత్వ మాదుకోవాలని డిమాండ్ చేశారు. వెంట మెదక్ పట్టణ బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ తదితరులున్నారు.



## వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు**

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ ఓపి రిజిష్టర్, డెలివరీ రిజిష్టర్, ఇన్ పేషెంట్ రిజిష్టర్, హాజరు రిజిష్టర్ పరిశీలించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలనీ సిబ్బందికి సూచించారు. ఆరోగ్య ఉప కేంద్రము లో జరుగుతున్న చిన్నపిల్లల వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించినారు, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు అందరికీ వేయాలని అక్కడున్న వైద్య సిబ్బంది కి తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న మూత్ర శాలలను శుభ్రం చేయించి రోగులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చేయాలని డాక్టర్ కు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హరీనాథ్ రెడ్డి, డాక్టర్ చంద్ర శేఖర్, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేషన్ అయి కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు వారసులకు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి శ్రీ కే.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్ నందు డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్ ముఖా ముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న ఎస్ అండ్ పిసి, సెంట్రల్ వర్క్ షాప్, సెంట్రల్ స్టోర్స్, సివిల్ డిపార్ట్మెంట్లకు చెందిన 4గురు ఉద్యోగులకు వారసులకు ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారుల ఉద్యోగుల సాక్షుల సమక్షములో ముఖా ముఖి నిర్వహించి వారసుల యొక్క వివరాలను నమోదు చేశారు. ఈ సంధర్భముగా డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ముఖా ముఖి నిర్వహించిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందచేస్తామని తెలిపారు. ఈ ముఖా ముఖిలో ఉద్యోగం పొందే వారసులు ఉద్యోగంలో చేరిన తరువాత ఎటువంటి నాగాలు చేయకుండా క్రమ శిక్షణతో కష్ట పడి పని చేస్తూ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఇంటర్నల్ పరీక్షలలో అర్హత సాధించి ఉన్నత స్థాయిలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్ తో పాటు డివైపిఎం జికే.కిరణ్ కుమార్, జూనియర్ ఆసిస్టెంట్ సాయి స్వప్నిల్, సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు వారసులు పాల్గొన్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వారధి న్యూస్, పెబ్బేరు :** శ్రీరంగాపురం మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన చటమోని రాములు ఈనెల 18వ తేదీన మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ఆధరువైన నారాయణ మృతి చెందడం బాధాకరమని కుటుంబానికి తగు సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకాంత్ గౌడ్ జైలు నుంచి విడుదల

**వారధి న్యూస్, మహబూబ్ నగర్ :** ప్రజల పక్షాన ప్రశ్నించే వారి పై ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేస్తుందని మాజీ మంత్రి, శాసన సభ్యులు హరీష్ రావు ఆరోపించారు. జిల్లా పర్యటనలో ఉన్న అయన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ జైలు నుంచి విడుదల అయిన విషయం తెలుసుకొని శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు శ్రీకాంత్ గౌడ్ తో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్ పల్లి సర్వేనెంబర్ 523 లో కూలగొట్టిన అందుల.. వికలాంగుల ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అడిగినందుకు శ్రీకాంత్ గౌడ్ పై తప్పుడు కేసు నమోదు చేసి జైలు కి పంపించారని అన్నారు. శ్రీనివాస్ గౌడ్ కుటుంబం మహబూబ్ నగర్ అభివృద్ధి.. పేదల సంక్షేమం కోసం నిరంతరం పని చేసిందని చెప్పారు. రాజకీయంగా ఎదుర్కొనలేక తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. నాయకులూ , కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కేసులకు భయపడవద్దని కోరారు. హరీష్ రావు వెంట ఏమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గువ్వల బాలరాజు తదితరులు ఉన్నారు.

## రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా కో కన్వీనర్ గా జి శివలీల నియామకం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళ కో కన్వీనర్ గా జి. శివలీల ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మంహ్మద్ అన్సారీ హుస్సేన్ తెలిపారు. శివలీల రియల్ ఎస్టేట్ రంగంలో మంచి అనుభవం ఉన్నందుకు ఆమె రియల్ ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్స్ సమస్యలను పరిష్కరించడం లో ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి యాదమ్మ కృతజ్ఞతలు తెలుపుకుంటూ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పరిష్కరానికి షాయా శక్తుల కృషి చేస్తానని సంఘం అభివృద్ధి కొరకై సమయం కేటాయించి తోడ్పాటు అందిస్తానని ఆమె తెలిపారు.



## ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలంలో గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన పోలేమోని వెంకటయ్య కూతురు స్వాతి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువ-నేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దార రమేష్, రాజాపూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడేమోని శ్రీను, దార నాగరాజు, బ్రహ్మ చారి, బాలస్వామి, గోపాల్, మల్లేష్, గ్రామస్తులు బారస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానానికి కేరాఫ్ గ్రంథాలయాలు

- వారోత్సవాల పేరిట పిల్లల సృజనాత్మక శక్తికి వెలికితీయడం అభినందనీయం
- తన బాల్యం కళ్లముందు కదలాడింది
- మంచిగా చదువుకోండి ఉన్నతస్థితికి ఎదగండి
- త్వరలో నూతన గ్రంధాలయ భవనాన్ని ప్రారంభించుకుందాం
- సమస్యల పరిష్కారానికి కృషి
- ఎంఎల్ఎ కూనంనేని

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలని ప్రత్యక్ష దేవాలయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రంధాలయ వారోత్సవల ముంగింపు సందర్భంగా కొత్తగూడెం అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిధిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కూనంనేని మాట్లాడుతూ 57వ జాతీయగ్రంధాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారని ఆ పోటీల్లో పిల్లలు సంతోషంతో పాల్గొన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పిల్లలో దాగుతున్న సృజనాత్మక శక్తియుక్తులను వెలికి తీసేందుకు ఇలాంటి వేధికలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా వారు ఉత్సాహంతో అనేక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు వస్తారని చెప్పారు. ఆటపాటలతో హాయిగా సాగిపోయే బాల్య మస్తిష్కంలో ఎన్నో ఆలోచలు దాగుంటాయని వాటిని మెరుగుపరుచుకునేందుకు వేధికలు దొరికితే అంతకు మించిన ఆనందం ఉండదన్నారు. పిల్లలు కూడా నిత్యం పుస్తక పఠనంతో పాటు పత్రికలను చదవడం అలవర్చుకోవాలని దేశంలో రాష్ట్రంలో మన చుట్టు ప్రక్కల ఏమి జరుగుతుందో తెలుసుకోవడం వల్ల మరింత ఆలోచనా శక్తి పెరుగుతుందని చెప్పారు. ఖాళీ సమయాల్లో విద్యార్థులు గ్రంధాలయాలకు వచ్చి మంచిమంచి పుస్తకాలు చదువుకుని తెలివితేటలు పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని బాల్యంలో చక్కగా చదువుకుని పైకి రావాలని మనిషి జీవన శైలిని మార్చగల శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందన్నారు. కష్టపడి చదువుకున్న వాళ్లు నేడు ఎంతో సంతోష కరమైన జీవితాలను గడువుతున్నారని వారి



బ్రతుకులు బంగారు మయంగా ఉన్నాయన్నారు. ఇక్కడికి వచ్చిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తోందని నా బాల్య జీవితం ఒక్క సారిగా కళ్లముందు కదలాడిందన్నారు. నూతనంగా నిర్మించుకున్న గ్రంధాలయాన్ని త్వరలో సరి కొత్త హంగులతో ప్రారంభించుకుని పాఠకులకు అందుబాటులోనికి తీసుకొస్తామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ గ్రంధాలయంపై ఆధారపడి చదివిన ఎందరో అభ్యర్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిసిందని అనునిత్యం అభ్యర్థులకు అందుబాటులో ఉంటూ వారు చదువుకుని ఉద్యోగాలు సాధించేందుకు సిబ్బంది కృషి చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం వారం రోజుల పాటు నిర్వహించిన పలు సాంస్కృతి, వైజ్ఞానికి కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కావు సీతామహాలక్ష్మీ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్కే దస్తగిరి, వివేకవర్ధిని ప్రిన్సిపాల్ మహేష్, హెచ్ఎం నీరజ, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్, గ్రంథ పాలకులు మణి మృదుల, మధుబాబు, రుక్మిణి గీత, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో మహిమ గళ్ళ రాళ్ళున్నాయని మరిచిపోకు

- కేటి రామారావు నీ డ్రామాలు మానుకోటలో సాగవు
- పది సంవత్సరాల కేసీఆర్ పాపిష్టి కుటుంబ పాలనలో అన్యాయం
- అన్యాయమైన గిరిజన బిడ్డలందరు నేటి కేటీఆర్ ధర్నాను తిప్పి కొట్టాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్యా మురళీ నాయక్,డాక్టర్ రామచంద్ర నాయక్,ఎంపీ బలరాం నాయక్



**వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి** :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ లు హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో మానుకోటలో గిరిజనులు భూములను లాకున్నప్పుడు మాట్లాడని కేటీఆర్ ఇప్పుడు మానుకోట లో సభ పెట్టడం సిగ్గుచేటన్నారు, బీఆరెస్ పాలనలో మానుకోట మహిళలను జైలుకు పంపిన చరిత్ర మీద,మానుకోట లో గిరిజనులను అడ్డుపెట్టుకొని లబ్ధి పొందేందుకు కేటీఆర్ పాల్గోన్నారు,మీకు చిత్త శుద్ధి ఉంటే మీ హయంలో మానుకోట లోభూమలను కబ్జాలు చేసినవి అన్ని అప్పగించి మానుకోట లో అడుగు పెట్టాలని పది సంవత్సరాల కేసీఆర్ పాపిష్టి కుటుంబ పాలనలో అన్యాయం అయిన మానుకోట గిరిజన బిడ్డలందరు రేపటి ధర్నాను తిప్పి కొట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకు కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఐపీఎస్ రాక



**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం, జడ్చర్లలో గురువారం ఉదయం 8:30 గంటలకు 270 మంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శిక్షణార్థులు పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) 9 నెలల ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తిచేసిన సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ విభాగం ముఖ్యాధికారి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపాల్ సెక్రటరీ కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ ప్రకటనలో పేర్కొన్న ప్రకారం, ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌లో క్రమశిక్షణ, శిక్షణా ప్రాముఖ్యత ప్రత్యేకంగా ప్రతిబింబించబడుతుంది. ఈ పరేడ్ ద్వారా కొత్తగా చేరిన కానిస్టేబుళ్లు పోలీసు విధుల్లోకి అధికారికంగా అడుగుపెడతారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ జోన్ డీఐజీ రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, శిక్షణార్థుల కుటుంబసభ్యులు, అతిథులు హాజరుకానున్నారు. ఇది పోలీసు సిబ్బంది జీవితాల్లో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని, పోలీసు శాఖ గౌరవానికి నిదర్శనంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా మిత్రుల సహకారం కోరుతూ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని అభ్యర్థించారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో కూడా ప్రతిజ్ఞ చేశారు. ఎలాంటి మత్తు పదార్థాలను వాటి అమ్మకం రవాణా తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాలుపంచుకోమంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్ మాధ్యమాన్ని వ్యక్తి గత సామాజిక వికాసానికి మాత్రమే ఉపయోగిస్తామని ఇంటర్ నెట్ నందు అశ్లీల అసభ్యకరమైన విషయాల నుండి దూరంగా ఉంటూ తోటి విద్యార్థులను కూడా వీటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు. ప్రతి ఒక్కరి వ్యక్తి గత స్వేచ్ఛను గౌరవిస్తామని పిల్లల పై లైంగిక వేదింపులు నేరంగా భావిస్తున్నామని తెలిపారు. వ్యక్తి గత భద్రతా గురించి అప్రమత్తంగా ఉంటూ ఇతరుల రక్షణకు తోడుగా ఉంటామని ఎలాంటి లైంగిక వేదింపులు తమ దృష్టికి వచ్చినా భయపడకుండా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇట్టి విషయాలు పట్ల ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరిస్తామని తమ కుటుంబం పాఠశాల సమాజం తెలంగాణ రాష్ట్రం మాతృభూమి భారతదేశం గర్వించేలా ఉంటామని విద్యార్థులు ఆరాధ్య తెలుగులో ఇంగ్లీష్ హిమ వర్షిని, సీమా నౌషిన్ ఉర్దూలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, నీలా నుసరత్, విజయలక్ష్మి, సరస్వతి, సల్మా తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం జిల్లా 3వ మహాసభల వాల్పోస్టర్ ఆవిష్కరణ

- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ పిలుపు

**వారధి, గోదావరిఖని గోదావరిఖని: నవంబర్ 20.**బుధవారం సిపిఎం రామగుండం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభల వాల్పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, రామగుండం పార్టీ శాఖ కార్యదర్శి తుంగపిండి మల్లేష్ లు మాట్లాడుతూ... నవంబర్ 23, 24 తేదీలలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో జరుగుతున్నాయి. మ-సభలలో భాగంగా నవంబర్ 23 నాడు ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 నుండి అన్నపూర్ణ కాలనీ మీదుగా, మేడిపల్లి సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్ వీరయ్య , కామ్రేడ్ పి జ్యోతి ముఖ్య అతిథులుగాను, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్ అతిథిగా పాల్గొంటారు. కావున రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, మగ్గిడి ఎల్లయ్య మార్తపోషం, మామిడి సతీష్, వెంకటేష్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్

**వారధి న్యూస్, గోదావరిఖని:** మంచిర్యాల జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించేందుకు వచ్చిన తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఐపీఎస్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి. రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. నవంబర్ 20న, మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న డి.ఎస్. చౌహాన్ కు రామగుండం పోలీసు బృందం మొక్కను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమం బంధుత్వాన్ని బలపరచడానికి, పౌరసరఫరాల వ్యవస్థలో మరింత సమర్థత సాధించడంలో పోలీసు శాఖ మద్దతును తెలియజేయడంలో భాగంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా డి.ఎస్. చౌహాన్ పౌరసరఫరాల వ్యవస్థ పర్యవేక్షణలో పోలీసుల భాగస్వామ్యంపై కృతజ్ఞతలు తెలియజేశారు.




# పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి

## ప్రగతి సేవా సమితి వ్యస్థాపకులు గద్దల జాన్

**వారధి న్యూస్, మరిపెడ రూరల్ :** పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి అని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొని తను మాట్లాడుతూ గత 1995సంవత్సరంలో 30మంది మహిళ సభ్యులతో పొదుపు సంఘాలుగా ఏర్పడిందని తెలిపారు తర్వాత అంచలంచెలుగా ఎదిగి 30 కో ఆపరేటివ్ సొసైటీలతో సంఘం బలపడిందని అన్నారు. సొసైటీ లీడర్లు, సభ్యుల సహకారంతో ఎనమిది బ్యాంక్ లనుండి కోట్లాది రూపాయల ఋణ సహాయం అందిందని అన్నారు. దీనితో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అర్థిక అభివృద్ధి చెందడానికి ప్రగతి సేవాసమితి చేసిన సేవలు దోహద పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఇంట్లో ఉ న్నసభ్యులందరు వయసు, లింగ బేధం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలని సుశించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు , నెల్లికుదురు మండల కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ,అబ్బాయి-ంపాలెం కో ఆర్డినేటర్ జినక సువార్త, మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,తానంచర్ల కో ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో ఆర్డినేటర్ బందు పరశురాములు, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, గిరిపురం కో ఆర్డినేటర్ పెద్దబోయిన కుమారస్వామి , అమృతండా కో ఆర్డినేటర్ ఏడెల్లి సునీత, వీరారం కో ఆర్డినేటర్ మామిడాల వెంకన్న, విస్సంపల్లి కో ఆర్డినేటర్ శాగంటి చైతన్య, జయ్యారం కో ఆర్డినేటర్ బర్పటి రాధ, కందికొండ కో ఆర్డినేటర్ కొర్నే జ్యోతి, మోదుగులగూడెం కో ఆర్డినేటర్ కందిపాటి కరుణాకర్, ఎడ్జర్ల కో ఆర్డినేటర్ గోపి రమేష్, మల్లెపంగు విజయ్, మదనతుర్తి కో ఆర్డినేటర్ ఎల్ సుమలత,నార్సింహులపేట కో ఆర్డినేటర్ కొమిరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ స్వలాభం కోసం గిరిజనులపై అక్రమ కేసులు

## బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య ఆగ్రహం

**వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :** లగచర్ల గ్రామంలో తమ విలువైన భూములను ఫార్మసిటీకి ఇవ్వమని గత ఆరు నెలలుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు, తండావాసులు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సునీల్ నాయక్, నాగమ్మ తండా మాజీ సర్పంచ్ మురళి నాయక్ ఈ అంశంపై మండిపడ్డారు. గతంలో కొన్ని శక్తులు గిరిజన రైతుల ఉద్యమంలో కలగజేసి, జిల్లా కలెక్టర్‌పై దాడి జరిగిందన్న కారణంగా గిరిజన లంబాడీలపై అక్రమ కేసులు నమోదు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్థరాత్రి తండాల్లోకి పోలీసులు ప్రవేశించి, గిరిజన మహిళలపై థర్డ్ డిగ్రీ టోర్టర్ నిర్వహించడం అప్రజాస్వామిక చర్యగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల డిమాండ్:**
గిరిజనుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వ తీరుపై గిరిజన నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, అమాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు:**
"పార్టీ స్వలాభం కోసం అమాయక గిరిజనులను బలిచేయడం ఎంతవరకు న్యాయం?" అని సునీల్ నాయక్ ప్రశ్నించారు. ఫార్మసిటీ కోసం గిరిజనుల భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నాలు ఆపాలని, గిరిజనుల జీవితాలతో ఆడుకోవడం ఆపాలని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గిరిజన నాయకులు స్పష్టం చేశారు.



# ముగిసిన వైజ్ఞానిక ప్రదర్శన

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అన్నపురెడ్డిపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వైజ్ఞానికప్రదర్శన బుధవారంతో ముగిసింది. ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో ఇంతటి ఘనమైన కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. విశిష్ట అతిథులుగా వచ్చిన జిల్లా కలెక్టర్, జితేష్ వి పాటిల్, ఎస్ పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆధునిక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు ఏం ఎల్ ఎ కోరం. కనకయ్య, మార్క్ ఫెడ్ ఛైర్మెన్ శ్రీనివాసరావు, జిల్లావిద్యాధికారి వెంకటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం ఫుల్.. సౌలతులు నిల్

అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు తయారయింది. మెదక్ రవాణా శాఖ కార్యాలయం పరిస్థితి.. ఓవైపు మెండుగా ఆదాయం ఉన్న.. వసతులను కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటయి ఏండ్లు గడుస్తున్న సొంత భవనం డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లేకపోవడంతో ప్రైవేట్ ఏజెంట్ల దందా మూడు పువ్వులు. ఆరు కాయలుగా సాగుతోంది. ఎవరికైనా డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలనుకుంటే సదరు వ్యక్తి వాహనం నడిపే తీరును ఆర్టిఏ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ కు అనుగుణంగా వాహనాన్ని నడిపితేనే లైసెన్స్ ఇస్తారు. ఇందుకోసం టెస్ట్ డ్రైవింగ్ తప్పనిసరి కానీ జిల్లా కేంద్రంలోని ఆర్టిఏ కార్యాలయానికి తాత్కాలిక డ్రైవింగ్ ట్రాక్ లోనే నామమాత్ర పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా వెళ్లి అలా వస్తే చాలు.. డ్రైవింగ్ టెస్ట్ పూర్తయినట్లే. ఆర్టిఏ కార్యాలయానికి ఏటా ఆదాయం బాగానే ఉన్నా సొంత భవనం. ట్రాక్ కు నోచుకోవడం లేదు.




- మెదక్ ఆర్టిఏ కార్యాలయం దుస్థితి
- నామమాత్రపు టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్
- శిథిలవస్తు లో అద్దె భవనం
- ఏటా వచ్చే ఆదాయం రూ. 35 కోట్లు
- జోరుగా ప్రైవేట్ ఏజెంట్ల దందా



**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** జిల్లాల పునర్విభజన తర్వాత మెదక్లో ఆర్టిఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ఎంబీఐ కార్యాలయం అదే భవనంలోనే ఉండేది. ప్రస్తుతం మెదక్ శివారులోని పిల్లి కోటాల వద్ద అరకూర వసతులతో అధ్య భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. టెస్ట్ డ్రైవింగ్ కు ట్రాక్ సరిగా లేకపోవడంతో ఓపెన్ ప్లేస్ లోనే ట్రాక్ ని ఏర్పర్చి పరీక్షలు చేపడుతున్నారు.

### స్థలం కేటాయించి రద్దు చేశారు..

రవాణా శాఖ కార్యాలయ భవనం. ట్రాక్ ఏర్పాటు కోసం సుమారు 5 ఎకరాల స్థలం అవసరం ఉంటుంది. మెదక్ పార్టీ కార్యాలయంలో నెలకు సుమారుగా 750 వాహనాల వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. వివిధ పనుల కోసం వందలాది వాహనాలు వస్తుంటాయి. గతంలో సొంత భవనం కోసం రాజు పల్లి శివారులో 5.5 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కాగా శాఖకు స్థలాన్ని అప్పగించకపోగా ఇదే స్థలంలో మెడికల్ కాలేజ్ మంజూరు కావడంతో ఆర్టిఏ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని కాలేజీ నిర్మాణానికి ఇచ్చేశారు.

### ప్రైవేట్ ఏజెంట్ల జోరు..

మెదక్ రవాణా కార్యాలయంలో ప్రైవేట్ ఏజెంట్ల జోరు సాగుతోంది. వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు కార్యాలయానికి కాకుండా ప్రైవేటు ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు కార్యాలయంలో ట్రాక్ లేకపోవడంతో అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఏజెంట్లు తెచ్చిన కస్టమర్లకు లైసెన్సులు జారీ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే అదునుగా ఏజెంట్లు జోరుగా దందా కొనసాగిస్తూ వాహనాదారుల నుంచి దండిగా వసూలు చేస్తున్నారు.

### ప్రతి నెల రూ. 2 కోట్ల రాబడి

మెదక్ రవాణా శాఖ కార్యాలయానికి ఏటా సుమారు రూ. 35 కోట్ల ఆదాయం వస్తుంది. సెప్టెంబర్ నెలలో క్వార్టర్లీ టాక్స్ రూపంలో రూ. 27. 37 లక్షలు, లైఫ్ టాక్స్ రూ. 188.60 లక్షలు, డి టెన్షన్ కింద రూ. 6. 34 లక్షలు కలుపుకొని మొత్తంగా రూ. 2.81 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతమున్న అద్దె భవనం శిథిల వస్థకు చేరడం, సరైన టెస్ట్ ట్రాక్ లేకపోవడంతో వాహనా దారులతో పాటు శాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం వస్తున్న వసతులు కల్పించాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై ఆర్టీవో కార్యాలయ కార్య నిర్వహణ అధికారి భాను ప్రసాద్ ను కోరగా.. స్థలం కేటాయించి రద్దు చేశారని, వేరే స్థలం కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గోడ పత్రిక విడుదల



**వారధి న్యూస్, పెబ్బేరు:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని పెబ్బేరు పులపాలక పట్టణంలో గోడపత్రిక విడుదల చేశారు. సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మత్స్యకారులందరూ కలిసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాని జెండా ఎగురవేసి అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన అభయస్తం హామీలు అమలు చేయాలని తెలిపారు. అభయహస్తం కామారెడ్డి బీసీ డెకరేషన్ లో మొదటి అంశం అయిన బీసీ రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగనన సంపూర్ణంగా పూర్తి చేసి బీసీల రిజర్వేషన్లు కూడా బీసీల జనాభా ప్రాతిపదికను పెంచాలి. అలాగే రిజర్వేషన్లలో ముదిరాజులకు మా జనాభాకు ప్రాతిపదికగా ఇవ్వాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలి. అభయ హస్తం లో పేర్కొన్న హామీలు ప్రకారము జీవో 15వ తేదీ 19-02-2009 ముదిరాజులను బీసీ లను డీ నుండి బీసీ ఏ లో పునరుద్ధరణ తక్షణమే డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ లో మత్స్య కారుల అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్యకార కో-ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలి నియమించాలన్నారు. కార్యక్రమంలో గోనెల బాలస్వామి ముదిరాజ్, సోప్పరి బీచ్పల్లి ముదిరాజ్, చింతకాయల కురుమూర్తి ముదిరాజ్, గోనెల సహదేవుడు ముదిరాజ్, చింతకాయల మహేష్ ముదిరాజ్, చింతకాయల భీముడు ముదిరాజ్, కటికల ఆనంద ముదిరాజ్, ముదిరాజ్ సాగాపురం కురువన్న ముదిరాజ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధుడు ఆత్మహత్య

**వారధి న్యూస్,పాపన్నపేట:** మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం మేరకు వివరాలు...తండాకు చెందిన పాల్త్య భద్యా (68) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత ఏడాది నుండి మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. రాత్రి సమయంలో తండా సమీపంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఉన్న భద్యా మృతదేహం కనిపించింది. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు లో శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. పెబ్బేరు పట్టణాన్నికి మేకల ఎల్లయ్య అయ్యప్ప మాల ధారణ ధరించి 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నారికేళ గురు స్వామి గా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో దాదాపు 300 మంది అయ్యప్ప స్వామి దీక్ష మాలధారణ స్వాములు పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో పట్టణములో ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక



# ప్రయోజనాలను అందించే రెయిన్‌బో డైట్

రంగులను ఎవరు ఇష్టపడరు చెప్పండి. గోడపై అందమైన శక్తివంతమైన పెయింటింగ్ మీ ఇంట్లో ఉన్నాయా? అయితే మీ ఇల్లు ఓ అందమైన బృందావనం అనుకోండి. జీవితంలో రంగులను జోడించడం ఎప్పుడు కూడా ఆశావాద దృక్పథాన్ని జోడిరచినట్టే అవుతుంది. మరి ఇంట్లో మాత్రమే కాదు మీ మీ భోజనంలో కూడా దీన్ని ఉపయోగించవచ్చు. మరి ఎలా ఉపయోగించాలి అనుకుంటున్నారా? ఇక రెయిన్‌బోలు అందాన్ని చూపిస్తూ ప్రజలను విస్మయానికి గురిచేస్తుంటాయి కదా. ఫిట్‌నెస్ ప్రపంచంలో, పండ్లు, కూరగాయలలో కూడా ఓ అందమైన ఇంద్రధనస్సు దాగి ఉంది. రెయిన్‌బో డైట్ అనేది ఇటీవల ప్రచారంలో ఉన్న కొత్త పదం. అయితే దీని గురించే మనం తెలుసుకుందాం. రంగు రంగుల పండ్లు కూరగాయలు ఆరోగ్యాన్ని అందంగా మారుస్తాయి. ఎందుకంటే వాటిలో ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. మొక్కలకు మంచి రంగులు ఉంటాయి. వాటి విలక్షణమైన రుచి సువాసనలను అందించే సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఫైటోన్యూట్రియెంట్లు మొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. వ్యాధి, అధిక ఎండ ల నుంచి మొక్కను రక్షిస్తాయి. అయితే మానవులు మొక్కల ఆహారాన్ని తిన్నప్పుడు, ఫైటోన్యూట్రియెంట్లు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి మనలను కూడా రక్షిస్తాయి. ఫైటోన్యూట్రియెంట్లు శక్తివంతమైన క్యాన్సర్ వ్యతిరేక, గుండె జబ్బుల వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటాయి. మీ భోజనంలో రంగు రంగుల శ్రేణిని చేర్చడం ద్వారా, మీ ప్లేట్ సౌందర్య ఆకర్షణను మెరుగుపరచడమే కాకుండా మీ ఆహారంలో పోషక ప్రయోజనాలను కూడా పెంచిన వారు అవుతారు. ఇక ఈ రెయిన్‌బో డైట్ అనేది పండ్లు, కూరగాయలలోని వివిధ రంగులు వివిధ పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలను సూచిస్తుంది. ఈ రెయిన్ బో డైట్ లో ఎలాంటి ఆహారాలు ఉన్నాయో చూసేద్దాం. ఎరుపు: టొమాటోలు, స్ట్రాబెర్రీలు, రెడ్ బెల్ పెప్పర్స్ వంటి ఆహారాలలో లైకోపీన్, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఈ సమ్మేళనాలు కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి.పసుపు: నారింజ పసుపు క్యారెట్లు, చిలకడదుంపలలో బీటా–కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరం విటమిన్ ఎగా మారుతుంది. ఆరోగ్యకరమైన దృష్టి, చర్మం, రోగనిరోధక పనితీరును నిర్వహించడానికి కీలకం. ఆకుపచ్చ: బచ్చలికూర, కాలే, బ్రోకలీ వంటి ఆకుకూరలు విటమిన్లు సి, కె, ఫోలేట్, అలాగే కాల్షియం, ఐరన్ వంటి ఖనిజాలతో నిండి ఉంటాయి. ఈ ఆహారాలు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వాపును తగ్గిస్తాయి.బ్లూ, పర్పుల్: బ్లూబెర్రీస్, వంకాయలు, ఊదా ద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసైనిన్లు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తెలుపు: వెల్లుల్లి, ఉల్లిపాయలు, కాలీఫ్లవర్ వంటి తెలుపు, గోధుమ రంగు ఆహారాలు అల్లిసిన్, ఇతర సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పెరుగు లేదా స్మూతీకి బెర్రీలను యాడ్ చేస్తే మరింత మంచిది. మీ ఆమ్లెట్‌లో బచ్చలికూరను చేర్చడం ద్వారా కూడా మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మీ సలాడ్‌లో భాగంగా బెల్ పెప్పర్స్, క్యారెట్లు, ముల్లంగి వంటి వివిధ రకాల రంగురంగుల కూరగాయలతో ఆకు కూరలను యాడ్ చేసేయండి. క్యారెట్ స్టిక్స్, దోసకాయ ముక్కలు మొదల్కెన రంగురంగుల స్నాక్స్‌ను ఎంచుకోండి.





# చలికాలంలో పిల్లలకు ఈ ఫుడ్ పెడితే.. అనారోగ్య సమస్యలన్నీ పరార్

తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. ఒక్క క్షణం కూడా వాళ్లను వదిలిపెట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటారు. పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకున్న సరే.. వాళ్లకి ఏదో ఒకటి అవుతుంది. పిల్లలకు ఐదేళ్లు వచ్చే వరకు తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకోవాలి. అయితే సీజన్ మారే కొలది పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. చలికాలంలో సాధారణంగా మనమే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటాం. అలాంటిది పిల్లలు తట్టుకోవడం చాలా కష్టం. ముఖ్యంగా అప్పుడే పుట్టిన పిల్లలు అయితే చెప్పక్కర్లేదు. వీరి చర్మం చాలా లేతగా ఉంటుంది. చలికి, వేడికి అంతగా తట్టుకోలేరు. కాబట్టి ఈ సీజన్‌లో పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లల ఆహార విషయంలో అయితే అసలు అజాగ్రత్తగా ఉండకూడదు. చలికాలంలో పిల్లలకు పెట్టే ఫుడ్ బట్టి వారు చలికి తట్టుకోగలరు. శనగపిండితో తయారు చేసే లాప్సీని పిల్లలకు పెడితే వారి శరీరానికి వెచ్చగా తగులుతుంది. అలాగే జీర్ణ క్రియకు ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మరి ల్యాప్సీ రెసిపీ చేయడం ఎలాగో ఈ స్టోరీలో చూద్దాం. పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడే ల్యాప్సీ రెసిపీని తయారు చేయాలంటే టేబుల్ స్పూన్ నెయ్యి, శనగ పిండి, బెల్లం, చిటికెడు రాక్ సాల్ట్, యాలకుల పొడి తీసుకోవాలి. ముందుగా గ్యాస్‌పై పాన్ ఉంచాలి. ఆ తర్వాత అందులో నెయ్యి వేసి.. శనగపిండి వేసి వేయించాలి. శనగపిండి రంగు మారే వరకు దాన్ని వేయించాలి. ఇలా వేయించిన తర్వాత అందులో బెల్లం వేయాలి. ఈ రెండు బాగా కలిసిన తర్వాత కొద్దిగా నీరు వేస్తూ కలపాలి. ఆ మిశ్రమానికి సరిపడా నీరు వేస్తూ లాప్సీ రెసిపీని కలపాలి. చివరిగా ఉప్పు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ ల్యాప్సీ బాగా దగ్గరగా అయిన తర్వాత ఒక పాత్రలోకి తీసుకుని పిల్లలకు పెట్టాలి. ఇలా రోజూ తయారు చేసి పిల్లలకు పెట్టడం వల్ల వారు చలికాలంలో ఆరోగ్యంగా ఉంటారు. విపరీతమైన చలిని కూడా పిల్లలు తట్టుకుంటారు. అయితే మీ పిల్లలు తినే తీపి బట్టి చేసుకోవాలి. ఎక్కువ తీపిగా చేయకూడదు. దీన్ని పంచదారతో కూడా చేయవచ్చు. కానీ ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. కాబట్టి పిల్లలకు చేసే ఏ పదార్థం అయిన బెల్లంతో చేయడమే అలవాటు చేయండి. శనగ పిండి, బెల్లంలో ఉండే పోషకాలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా ఉపయోగపడుతుంది.

# ఈ ఆకుకూరను తినకపోతే.. ఆరోగ్య ప్రయోజనాలు మిస్ చేసుకున్నట్లే!



ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తినడం వల్ల సగం అనారోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ ఆకు కూరల్లో ఫైబర్, పొటాషియం, కాల్షియం, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరనివ్వకుండా కాపాడతాయి. అయితే ఈ రోజుల్లో చాలా మంది పెద్దగా ఆకు కూరలు తినడం లేదు. బయట దొరికే ఫాస్ట్‌ఫుడ్ తినడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఫుడ్ కంటే అనారోగ్యానికి మేలు చేసే ఫుడ్ తింటున్నారు. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే ఏ సీజన్‌లో అయిన మార్కెట్లో లభ్యమయ్యే మెంతి కూరను చాలా మంది తక్కువగా తింటారు. అసలు దీన్ని డైట్‌లో యాడ్ చేసుకోరు. మెంతికూరలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. వారానికి ఒకసారి అయిన మెంతికూర తినడం వల్ల శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో చూద్దాం. మెంతి కూర అనేది మార్కెట్లో ఈజీగా లభిస్తుంది. దీనిని పప్పు లేదా కూరలో వండుకుని తినడం వల్ల అందులోని ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. మెంతి కూరలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీనివల్ల కడుపు నిండినట్లుగా అనిపించడంతో పాటు మలబద్ధకం, జీర్ణ సమస్యలు, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ మెంతి కూరను తినడం వల్ల ఆరోగ్యంగా బరువు కూడా తగ్గుతారు. ఈ మెంతి కూర మధుమేహం ఉన్నవారికి బాగా సాయపడుతుంది. ఇందులోని పోషకాలు టైప్ 2 డయాబెటిస్ నుంచి విముక్తి చేస్తుంది. అలాగే శరీరంలో ఉండే విష పదార్థాలను బయటకు పంపించే విధంగా మెంతి కూర పనిచేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. చర్మంపై ముడతల రాకుండా యంగ్ లుక్‌లో ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా మహిళలకు బాగా ఉపయోగపడుతుంది. పీరియడ్స్ నొప్పితో బాధపడుతున్న వారికి మంచి ఔషధం. మెంతి కూరను తినడం వల్ల నెలసరి నొప్పులు, కడుపు తిమ్మిరి వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది. ఇందులోని పోషక గుణాలు గుండె పోటు, రక్తపోటు వంటి సమస్యల నుంచి కూడా విముక్తి కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే మార్కెట్లో ఆకు కూరల్లో రసాయనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కాదు. కాబట్టి ఈ మెంతి కూరను ఇంట్లోనే పెంచుకోండి. మెంతి గింజలను ఇంటి పెరట్లో నాటితే దాదాపుగా ఒక 20 రోజుల్లో మెంతి కూర అవుతుంది. వీటిని ఎక్కువగా తిన్నా కూడా ఆరోగ్యానికి మంచిదే. అయితే కేవలం మెంతి కూరనే కాకుండా మెంతి గింజలతో పౌడర్ చేసుకుని ఆ వాటర్ తాగిన కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. పక్షవాతం, కాలేయ ఆరోగ్యం, పిత్తాశయం వంటి సమస్యల నుంచి కూడా విముక్తి చెందుతారు.

# ఇలా ఊసిరిని తింటే.. చెప్పలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు



ఉసిరి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. తినడానికి రుచిగా ఉండే ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇందులో ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉసిరిలో ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంతో పాటు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. అయితే ఈ ఉసిరి సీజనల్‌గా మాత్రమే లభిస్తుంది. చాలా మంది దీన్ని నీటిలో ఊరబెట్టి తింటారు. అయితే ఉసిరిని కేవలం నీటిలోనే కాకుండా తేనెలో కూడా ఊరబెట్టి తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట తేనెలో నానబెట్టిన ఉసిరిని ఉదయం పూట తింటే దీర్ఘకాలికంగా బాధపడుతున్న అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఆరోగ్యంగా.. ఉసిరి జుట్టు పెరగడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు జుట్టు రాలిపోకుండా చేస్తాయి. అయితే బాగా ఎక్కువగా జుట్టు రాలిపోతుంటే.. తేనెలో ఉసిరిని నానబెట్టి తినాలి. ఇలా డైలీ చేయడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి చెందుతారు. జుట్టు కూడా బలంగా, దృఢంగా పెరుగుతుంది.ఆస్తమా నుంచి ఉపశమనం.. ఆస్తమాతో బాగా ఇబ్బంది పడేవారు ఉసిరికాయలో తేనెను కలిపి తినాలి. ఇలా తినడం వల్ల బ్రోన్కైటిస్, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల నుంచి విషాన్ని తొలగించడంలో బాగా సహాయపడతాయి.గుండె ఆరోగ్యంగా ఉండేలా.. ఉసిరిని, తేనెను కలిపి తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని పోషకాలు శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను బయటకు నెట్టవేస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. రక్తపోటు అదుపులో ఉండటం వల్ల గుండె ప్రమాదాలు తగ్గుతాయి. జలుబు నుంచి విముక్తి... దీర్ఘకాలికంగా జలుబుతో బాధపడుతున్నట్లయితే ఉసిరిని ఇలా తినడం మంచిది.

# షుగర్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా?



ఖర్జూరంలో పోషకాలు అధికంగా ఉంటాయి. చాలామంది ఖర్జూరం ఇష్టంగా తింటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు మితంగా తింటేనే మంచిది. ఖర్జూరంలో ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్లు ఎ, కె, బి–కాంప్లెక్స్ విటమిన్ లు సమృద్ధిగా ఉంటాయి. ఖర్జూరంలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. డయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ 2 లేదా 3 ఖర్జూరాలను తింటే రక్తపోటు అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరంలోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఖర్జూరం తియ్యగా, కొలెస్ట్రాల్ లేకుండా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటుంది. కాబట్టి ఖర్జూరం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచదు. ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఖర్జూరంలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. ఖర్జూరంలోని ఫైబర్ రక్తంలో చక్కెరను నెమ్మదిగా గ్రహించి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉండదు. ఖర్జూరాల్లోని కాల్షియంతో పాటు మినరల్స్ ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సీ, ఏ, ఈ సహా ఇతర విటమిన్లు కళ్లు, రక్తం, జుట్టుకు మేలు చేస్తాయి. రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచగలదు. శరీరంలో వాపు, మంట తగ్గేందుకు ఖర్జూరాలు తోడ్పడతాయి. రోగ నిరోధక శక్తని కూడా ఖర్జూరాలు పెంచగలవు. అందుకే ప్రతీ రోజూ వీటిని తప్పక తినమని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా తింటే ఖర్జూరాల్లోని కార్బ్స్ వల్ల దుష్ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే డయాబెటిస్?తో బాధపడే వారు రోజుకు 2 ఖర్జూరాలు తీసుకోవడం ఉత్తమం. అతిగా తీసుకోవద్దు. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# వరుస నష్టాలకు బ్రేక్..




దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా ఏడు సెషన్లలో నష్టాలను చవిచూసిన మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరించడంతో వరుసగా నష్టాలను చవిచూశాయి. బ్లూచిప్ స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రాణించడం, ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు సానుకూలంగా మొదలయ్యాయి. ట్రేడిరగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా లాభాల్లో కొనసాగింది. నిఫ్టీ సైతం దాదాపు 600 పాయింట్ల వరకు చేరింది. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 77,548.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదల్కెంది. ఇంట్రాడేలో ఒకదశలో 77,411.31 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 78,451.65 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 239.38 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 64.70 పాయింట్ల లాభంతో 23,518.50 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ట్రెంట్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్ టాప్ గెయినర్స్‌గా ఉండగా.. ఎస్‌బీఐ ల్కెఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ల్కెఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, హిందాల్కో నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా, ఆటో, రియల్టీ 1-2.5 శాతం, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి.




# బంగారం రుణాలకు ఇక ఈఎంఐ పేమెంట్స్

అత్యవసర పరిస్థితుల్లో తలెత్తే ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒక్కోసారి బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవాల్సి వస్తుంది. బంగారం తాకట్టు రుణాలు సురక్షితమైనా.. ఈ రుణాలను వాయిదాలపై చెల్లించే ఫెసిలిటీ లేదు. ఈ నేపథ్యంలో బంగారం రుణాలను ఈఎంఐల్లో చెల్లించే పద్ధతిని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణాల మంజూరు విషయంలో అవకతవకలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నదని వార్తలొచ్చాయి. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. లోన్ టెన్యూర్ పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించే విధానమే బుల్లెట్ పేమెంట్. అలా కాకుండా గడువుకు ముందే నిధులు అందుబాటులో ఉంటే అసలూ వడ్డీ చెల్లించి రుణ గ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకునే సౌకర్యం ఉంటుంది. బంగారం రుణాల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆర్బీఐ ఇటీవల గుర్తించింది. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గుర్తించింది. అందువల్లే బంగారం తాకట్టుపై రుణాలకూ ఈఎంఐ ఆప్షన్ అమల్లోకి తెచ్చే విషయం పరిశీలిస్తున్నామని ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నట్లు సమాచారం. గత సెప్టెంబర్ 20కల్లా బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం రుణాలు మంజూరు చేశాయని ఆర్బీఐ గణాంకాలు పేర్కొంటున్నాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14.6 శాతం ఎక్కువ.

# రూ.10,20 నాణేలు తీసుకోకుంటే మూడేళ్ల జైలు శిక్ష..!

చాలా మంది దుకాణదారులు 10,20 రూపాయల నాణేలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఇవి నకిలీవని, చెల్లవంటూ దుకాణాదారులతో పాటు ఇతరులకు కూడా తీసుకోవడం లేదు. ఈ నాణేలు చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వం, ఆర్బీఐ, బ్యాంకులు పదేపదే చెబుతున్నప్పటికీ చాలా మంది వీటిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. తాజాగా మరోజారీ ఆర్బీఐ హెచ్చరిక జారీ చేసింది. ఈ నాణేలు తీసుకోకపోతే చట్టరీత్యా నేరమని మీకు తెలుసా? మీరు అలాంటి వ్యక్తులపై కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా నాణేలను స్వీకరించడానికి నిరాకరిస్తే (నాణెం చెలామ-ణిలో ఉంటే) అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. అతనిపై ఇండియన్ కరెన్సీ యాక్ట్, ఐపీసీ సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంకుకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీని తర్వాత, దుకాణదారుడు లేదా నాణేలను స్వీకరించడానికి నిరాకరించిన వారిపై చర్యలు తీసుకోవచ్చు. భారతదేశంలో రూ.10 నాణెం విడుదల్కెన రెండు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టబద్ధమైన కరెన్సీగా స్వీకరించేందుకు సంకోచిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో రూ.10 నాణెం తీసుకోని వారు మూడు సంవత్సరాల జ్కెలుకు గురవుతారు అని హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో బ్యాంకులు కూడా ప్రజల్లో, వ్యాపారాల్లో రూ.10 కాయిన్లపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో హెూటల్స్, క్యాంటీన్లు రూ.10 నాణెం తీసుకోవడం ప్రారంభిస్తున్నాయి. అయినా చాలా మంది తీసుకోవడం లేదు.






# నగరానికి ఊపిరి పోస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు

దేశంలో చాలా మంది ఇప్పుడు పెట్రోల్, డీజిల్ వాహనాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని చూస్తున్నారు. గత కొన్ని నెలల గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కంపెనీలు కూడా ఈ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అయితే, ఎలక్ట్రిక్, పెట్రోల్ వాహనాల ప్రయోజనాల గురించి చాలా మంది అయోమయంలో ఉన్నారు. మరీ ముఖ్యంగా, మైలేజ్/రేంజ్ ఈ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. అందుకే ఏది కొనాలో తెలియక చాలామంది తికమకపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారి సంఖ్య ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్యం కారణంగా.. ప్రభుత్వాలు, ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనేలా ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై భారీగా సబ్సిడీలు ఇవ్వడంతో సామాన్యులు సైతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీని మరోసారి పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈవీలను కొనుగోలు చేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని పొడిగించే అవకాశం ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి. అదే జరిగితే ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి భారీ ఊరట లభిస్తుందని చెప్పవచ్చు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం చెల్లుబాటు గడువు ముగిసినప్పటికీ, ఈవీల వినియోగాన్ని పెంచడానికి కేంద్రం ఇప్పటికే ఈ పథకం చెల్లుబాటును అనేక సార్లు పొడిగించింది. ప్రస్తుతం, ఈ పథకం మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంది. ఫేమ్ సబ్సిడీ పథకం చెల్లుబాటును ఈ ఆర్థిక సంవత్సరం తర్వాత పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఎత్తివేయడంతో ఈ రంగానికి సరికొత్త ఊపిరి పోసినట్లు అయింది.

# రెండు వారాల్లో రూ.5 లక్షల కోట్లు సంపాదించిన ఎలాన్ మస్క్..!



ఎలోన్ మస్క్‌కి నవంబర్ నెల చాలా ప్రత్యేకమైనది. గత రెండు వారాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుండి అతని నికర విలువ రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. అంటే 62 బిలియన్ డాలర్లు. మంగళవారం కూడా అతని నికర విలువలో 13 బిలియన్ డాలర్ల పెరుగుదల కనిపించింది. 3 సంవత్సరాల క్రితం అంటే నవంబర్ 2021లో ఎలోన్ మస్క్ అత్యధిక నికర విలువ కలిగిన రికార్డు బద్దలవుతుందా లేదా అనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. అప్పుడు ఎలోన్ మస్క్ నికర విలువ 340 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఇది 326 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఎలోన్ మస్క్ తన సొంత రికార్డును బద్దలు కొట్టడంలో కేవలం 14 బిలియన్ డాలర్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. ప్రస్తుతం ఎలోన్ మస్క్ నికర విలువకు సంబంధించి ఎలాంటి గణాంకాలు కనిపించాయో కూడా తెలుసుకుందాం. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, నవంబర్ 19 న ఎలోన్ మస్క్ నికర విలువలో వి12.9 బిలియన్ల పెరుగుదల ఉంది. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 326 బిలియన్ డాలర్లుగా మారింది. విశేషమేమిటంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడ్కెన వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ సంపద ప్రస్తుత సంవత్సరంలో 97.2 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుతం ఆసియాలోనే అత్యంత ధనవంతుడ్కెన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ వద్ద కూడా ఇంత సంపద లేదు. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ ప్రస్తుతం 95 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన రెండు వారాల్లోనే ఎలోన్ మస్క్ సంపదలో 62 బిలియన్ డాలర్లు అంటే రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుదల కనిపించడం. నవంబర్ 5న ఎలోన్ మస్క్ మొత్తం నికర విలువ 264 బిలియన్ డాలర్లుగా నమోద్కెంది. అప్పటి నుండి అతని నికర విలువ వి62 బిలియన్లు పెరిగింది. ఎలోన్‌మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు అతిపెద్ద మద్దతుదారు అని నిపుణులు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో మస్క్ రాజకీయ నిధులు కూడా సమకూర్చారు. అటువంటి పరిస్థితిలో ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా షేర్లలో పెరుగుదల ఉంది.

# 12ఏళ్ల రికార్డును బద్దలుకొట్టిన టాటా-మహీంద్రా




భారతదేశపు అతిపెద్ద కార్ల కంపెనీ మారుతీ సుజుకి ఇండియా, రెండవ అతిపెద్ద కార్ కంపెనీ హ్యుందాయ్ మోటార్స్ ఇండియా పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ కంపెనీలు కొత్త కంపెనీల నుండి మార్కెట్లో సవాలును ఎదుర్కొంటున్నాయి. మహీంద్రా, టాటా వంటి కంపెనీలు మార్కెట్లో అద్భుతమైన పురోగతిని సాధించాయి. 12 ఏళ్లుగా కొనసాగుతున్న రికార్డులు బద్దలయ్యేలా తయారైంది ప్యాసింజర్ వాహనాల మార్కెట్ పరిస్థితి. మారుతీ సుజుకి ఇండియా, హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్యాసింజర్ వెహికల్ కేటగిరీలో అమ్మకాలు నిరంతరం క్షీణిస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల మార్కెట్ వాటా కూడా తగ్గిపోయింది. ఒకప్పుడు ఇవి రెండు మార్కెట్‌లో అత్యంత ఆధిపత్య బ్రాండ్‌లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మొదటి అర్ధభాగం (ఏప్రిల్-సెప్టెంబర్) డేటాను పరిశీలిస్తే, మార్కెట్ వాటా పరంగా, మారుతీ హ్యుందాయ్ గత 12 సంవత్సరాలలో కనిష్ట స్థాయికి పడిపోయాయి. ఇది ప్యాసింజర్ వెహికల్ మార్కెట్లో వినియోగదారుల మారుతున్న డిమాండ్, ఆప్షన్లు మారుతున్నా వైనాన్ని చూపిస్తున్నాయి. పరిశోధనా సంస్థ జెఫరీస్ నివేదిక ప్రకారం.. మారుతీ, హ్యుందాయ్ మార్కెట్ వాటా మొదటి అర్ధభాగం(మొదటి ఆరు నెలలు)లో తగ్గింది, ఇదే సమయంలో మహీంద్రా, టయోటా, టాటా మార్కెట్ వాటా భారీగా పెరిగింది. ఇది మాత్రమే కాదు, మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా మార్కెట్ షేర్ ఆల్ టైమ్ హైకి చేరుకుంది. మార్కెట్ వాటాను పరిశీలిస్తే, మహీంద్రా మొదటి అర్ధ భాగంలో 12.5 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇప్పటి వరకు ఇదే అతని అత్యుత్తమ ప్రదర్శన. అదే సమయంలో, టాటా మోటార్స్ అద్భుతమైన పురోగతిని కనబరిచింది. టాటా మోటార్స్ మార్కెట్ వాటా 13.3 శాతంగా ఉంది. అయితే, ఇది 2022-23లో 14 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది, ఇది దాని 11 సంవత్సరాల రికార్డు గరిష్టం. అయితే, దేశంలోని ప్యాసింజర్ వాహన పరిశ్రమకు పెద్ద సవాలుగా మారిన దేశం నుంచి కార్ల ఎగుమతి ఎలా తగ్గుతోందో కూడా నివేదికలో ప్రస్తావించారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


## బోర్డర్ గవాస్కర్ పూర్తి షెడ్యూల్ ఇదే



గత రెండు సీజన్లలో భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ ఘనతను సొంతం చేసుకోవాలని భావిస్తోంది. అయితే ఈసారి ఎలాగైనా భారత్ ఆధిపత్యాన్ని అడ్డుకోవాలని ఆస్ట్రేలియా కృత నిశ్చయంతో ఉంది. మూడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఐదు టెస్టుల సిరీస్ గా నిర్వహిస్తున్నారు. దీంతో అందరి దృష్టి ఈ మ్యాచ్ పై పడిరది. 2014 - 15 సీజన్ నుంచి భారత జట్టు పై స్వదేశంలో ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ గెలవలేదు. అయితే గత ఏడాది వన్డే వరల్డ్ కప్ ఫైనల్ లో భారత జట్టును ఆస్ట్రేలియా ఆటగాళ్లు స్వదేశంలో ఓడిరచారు. అలాగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్స్ లోనూ ఓడిరచి గదను సొంతం చేసుకున్నారు.. దీంతో భారత్ ఆస్ట్రేలియాపై ప్రతీకారంతో రగిలిపోతోంది. ఎలాగైనా బోర్డర్ గావస్కర్ ట్రోఫీని గెలుచుకోవాలని భావిస్తోంది. అయితే స్వదేశంలో న్యూజిలాండ్ జట్టుతో జరిగిన టెస్ట్ సిరీస్ లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. దీంతో వచ్చే ఏడాది లార్డ్స్ లో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్స్ లో భారత్ ప్రవేశించడం సంక్లిష్టంగా మారింది. భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్స్ లో అడుగు పెట్టాలంటే కచ్చితంగా ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 4-0 తేడాతో విజయం సాధించాలి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భార్య రెండోసారి ప్రసవించింది. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో రోహిత్ పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్ట్ కు దూరమయ్యాడు. అతడి స్థానంలో బుమ్రా భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు..గిల్ ప్రాక్టీస్ మ్యాచ్లో గాయపడిన నేపథ్యంలో.. అతడి స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనర్ గా బ్యాటింగ్ చేస్తాడు. యశస్వి జైస్వాల్ తో కలిసి భారత ఇన్నింగ్స్ ను ప్రారంభిస్తాడు. మరోవైపు ఆస్ట్రేలియా కూడా స్టార్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడంతో పాటు.. అన్ క్యాప్డ్ ఆటగాళ్లకు జట్టులో చోటు కల్పించింది. దీంతో పాత కొత్త సమ్మేళనంతో ఆ జట్టు కనిపిస్తోంది.. ఇప్పటికే ఆ జట్టు ఆటగాళ్లు ప్రాక్టీస్ లో మునిగి తేలారు.

# భారత్‌కు సరైన సన్నద్ధత లేదని ఎలా చెప్పగలరు?

## మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ



బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత్ ఇప్పటికే అక్కడికి చేరుకున్న సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ ఓటమిని చవిచూసిన టీమ్ఇండియా... ఆస్ట్రేలియా దేశవాళీ జట్టుతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడలేదు. ఇంట్రాస్క్వాడ్‌తోనే వార్మప్ ఆడిరది. దీంతో భారత్ సన్నద్ధత బాగోలేదంటూ పలువురు విమర్శలు చేయడం ప్రారంభించారు. వాటిపై భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తీవ్రంగా స్పందించాడు. అలాంటి విమర్శలు చేయాల్సిన అవసరం లేదని.. సరైన సన్నద్ధత లేదని ఎలా చెప్పగలరంటూ ప్రశ్నించాడు. "ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కాలేదని అంటున్నారు. ఇలాంటి పదం అస్సలు వాడకూడదు. టీమ్ఇండియా గత ఏడు వారాల్లో ఐదు టెస్టులు ఆడిరది. ఇంతకంటే సన్నద్ధత మరెక్కడ దొరుకుతుంది. ఇలాంటి ప్రశ్నే ఉత్పన్నం కాకూడదు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ ఓడిపోయిన తర్వాత ఆ ప్రభావం భారత్‌పై ఎలా ఉంటుందో నాకు తెలుసు. ఇక్కడ ఓ అంశం గుర్తు చేసుకోవాలి. భారత్‌లో విపరీ తంగా టర్న్ అయ్యే ట్రాక్‌లపై ఆడాం. కానీ, ఆస్ట్రేలి యాలో పరిస్థితులు పూర్తి భిన్నం. ఇక్కడ నిలదొక్కు కుంటే బ్యాటింగ్‌కు చాలా అనుకూలం. అందుకే, భారత్ కూడా స్వదేశంలో కేవలం టర్నింగ్ పిచ్‌లనే కాకుండానే మంచి వికెట్లను సిద్ధం చేయాలి. లేకపోతే బ్యాటర్లు ఆత్మవిశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. మంచి ట్రాక్‌లపైనా మనం విజయం సాధించగలమని గతం లోనే నిరూపించాం. టర్నింగ్ పిచ్‌లపైనా పరుగులు రాబట్టాలంటే తొలుత అక్కడి పరిస్థితులకు అలవాటు పడాలి. ఆ తర్వాతే ఎటాకింగ్ చేయాలి. లేకపోతే త్వరగా ఔటయ్యే ప్రమాదం లేకపోలేదు. ఆస్ట్రేలియాలో సీమ్‌కు అనుకూలంగా ఉంటే పిచ్‌లతోపాటు బంతి టర్న్ అయ్యే మైదానాలూ ఉంటాయి. బ్యాటర్లు నిలకడ ప్రదర్శించకపోతే ఇబ్బం దులు తప్పవు" అని గంగూలీ వెల్లడించాడు.

## ఆసీస్ దృష్టంతా అతడిపైనే



బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అత్యంత విజయవంతమైన బ్యాటర్లలో కోహ్లి ఒకడు. ఈసారి కూడా భారత్‌కు అతడు కీలకం కాబోతున్నాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా దృష్టంతా అతడిపైనే. అతణ్ని ఎలా అడ్డుకోవాలన్నదానిపైనే. కోహ్లికి చెక్ పెట్టడానికి తమ పేస్ బౌలర్లు అన్ని అస్త్రాలను ప్రయోగించాలని ఆస్ట్రేలియా మాజీ వికెట్‌కీపర్ ఇయాన్ హీలీ వ్యాఖ్యానించాడు. షార్ట్‌పిచ్ బంతులతో కోహ్లి దేహాన్ని లక్ష్యం చేసుకోవాలని సూచించాడు. అతణ్ని బ్యాక్‌ఫుట్‌పై ఆడిరచాలని అన్నాడు. "ఆస్ట్రేలియా పేసర్లు కోహ్లి ఫ్రంట్ ప్యాడ్లను టార్గెట్ చేయాలి. కానీ ప్రతి బంతికీ అలా చేయొద్దు. అలా చేస్తే అలవాటు పడతాడు. ఎప్పుడో ఒకసారి అలాంటి బంతులేస్తే ప్రభావం ఎక్కువ ఉంటుంది. ఆ వ్యూహం ఫలించకపోతే దేహాన్ని లక్ష్యంగా ఎంచుకోవాలి. వెనక చంకకు (కుడిచేతి వాటం బ్యాటర్ కుడి భుజం) బంతులేయాలి. అతణ్ని ఎగిరేలా చేయాలి. బంతిని తప్పించుకోవడానికి కిందికి, వెనక్కి వంగేలా చేయాలి. షార్ట్ లెగ్‌లో ఫీల్డర్‌ను పెట్టాలి" అని హీలీ అన్నాడు. కోహ్లితో ఘర్షణ పడొద్దని మరో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్ సూచించాడు. అతణ్ని ఎంత రెచ్చగొడితే అంత తీవ్రతతో, అంత బాగా ఆడతాడని చెప్పాడు. "కోహ్లి గురించి నాకో విషయం స్పష్టంగా తెలుసు. అతడిలో జ్వాల రగులుతూ ఉంటుంది. ప్రతి బంతినీ ఎంతో తీవ్రతతో ఆడతాడు. అయితే ఇటీవల కాలంలో అతడిలో జ్వాల తగ్గడం మొదలైంది. ఎందుకంటే ఆటలో అదే తీవ్రతను ప్రతి నిమిషమూ కొనసాగించడం చాలా కష్టం. కాబట్టి ఈ విషయంలో ఆస్ట్రేలియా జాగ్రత్తగా ఉండాలి. అతడిలో ఆ జ్వాలను బయటికి రానివ్వకూడదు" అని వాట్సన్ అన్నాడు. కోహ్లి అంటే గౌరవం: కోహ్లి ఇటీవల అంతగా ఫామ్ లేకపోయినా అతణ్ని తక్కువ అంచనా వేయకూడదని, అతడంటే తనకు గౌరవమని ఆస్ట్రేలియా స్పిన్నర్ ల్కెయన్ అన్నాడు. కోహ్లి తన చివరి 60 ఇన్నింగ్స్‌ల్లో రెండు శతకాలు మాత్రమే చేశాడు. ఈ ఏడాది ఆరు టెస్టుల్లో సగటు 22.72 మాత్రమే.

## భారత జట్టుతో కలిసిన యువ పేసర్



ఉత్తర్ ప్రదేశ్ యువ ఫాస్ట్‌బౌలర్ యశ్ దయాళ్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం భారత జట్టులో బ్యాకప్ ప్లేయర్‌గా చేరాడు. ఈ విషయాన్ని యశ్ తండ్రి చందర్‌పాల్ మంగళవారం జాతీయ మీడియాతో పంచుకున్నారు. అయితే, దీనిపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన నాలుగు టీ20ల సిరీస్‌కు యశ్ దయాళ్ ఎంపికయ్యాడు. కానీ, అరంగేట్రం చేసే అవకాశం దక్కలేదు. ఈ సిరీస్ జరుగుతుండగా ఆస్ట్రేలియాలో టెస్టు జట్టుతో కలవాలని పిలుపొచ్చిందని యశ్ తండ్రి పేర్కొన్నారు."యశ్ దయాళ్ దక్షిణాఫ్రికాలో టీ20 జట్టుతో ఉన్నప్పుడు అతను ఆస్ట్రేలియాలో టెస్టు జట్టులో చేరవలసి ఉంటుందని ఒక కాల్ వచ్చింది. అందుకే యశ్ నవంబర్ 17న అక్కడికి వెళ్లాడు. అతను బ్యాకప్ ప్లేయర్‌గా జట్టులో చేరాడు.ఈ రోజు అతని మొదటి ప్రాక్టీస్ సెషన్. అతను త్వరగా అరంగేట్రం చేసి మంచి ప్రదర్శనలు ఇచ్చి జట్టు విజయాల్లో భాగం కావాలని మేము కోరుకుంటున్నాం" అని చందర్‌పాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 26 ఏళ్ల యశ్ దయాళ్ ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్ జట్టులోనూ చోటు దక్కించుకోగా.. అరంగేట్రం చేసే ఛాన్స్ రాలేదు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి పేసర్లు జట్టులో ఉన్నా ఐదు టెస్టుల సిరీస్ కావడంతో ముందు జాగ్రత్త చర్యగా యశ్ దయాళ్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకున్నారు. యశ్ ఇప్పటివరకు 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 28.89 యావరేజ్‌తో 76 వికెట్లు పడగొట్టాడు. నవంబర్ 22 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభంకానుండగా.. తొలి టెస్టు పెర్త్‌లో జరగనుంది.

# ఉత్కంఠగా పోరులో గెలిచి అర్హత సాధించిన అర్జెంటీనా



ప్రపంచ కప్ ఫుట్‌బాల్ 2026లో జరుగనుంది. ఇందులో తలపడేందుకు ఫీఫా ఆధ్వర్యంలో క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. వరల్డ్ కప్ మ్యాచ్‌లను తలపించేలా క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి.దీంతో క్రీడాభిమానులు పండుగ చేసుకుంటున్నారు. తాజాగా మాజీ చాంపియన్ అర్జంటీనా, పెరూ జట్ల మధ్య క్వాలిఫయింగ్ మ్యాచ్ జరిగింది. ఇందులో 1-0లో అర్జంటీనా విజయం సాధించింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను అభిమానులు మస్తుగా ఎంజాయ్ చేశారు. బ్యూనస్ ఎయిర్స్‌లో లా బొంబొనెరా స్టేడియంలో ఈ జట్లు తలపడ్డాయి. ఈ విజయం యున్కెటెడ్ స్టేట్స్, మెక్సికో మరియు కెనడాలో జరిగే 2026 ప్రపంచ కప్‌లో లియోనెల్ మెస్సీ జట్టుకు దాదాపు స్థానం ఖాయమైంది. ఈ మ్యాచ్ అద్యంతం ఉత్కఠగా సాగింది. ఇందులో 55వ నిమిషయంలో అర్జంటీనా ఆటగాడు మెస్సీ పెనాల్టీ ఏరియాలో బంతిని క్రాస్ చేసి మార్టినెజ్‌కు మ్యాచ్‌లో స్పష్టమైన అవకాశాలను అందించాడు. అర్జెంటీనా 12 మ్యాచ్‌ల్లో 25 పాయింట్లతో దక్షిణ అమెరికా క్వాలిఫైయింగ్‌లో అగ్రస్థానంలో ఉంది. ఈ ఓటమితో పెరూ రౌండ్ రాబిన్ పోటీలో ఏడు పాయింట్లతో 10వ మరియు చివరి స్థానంలో నిలిచింది. మార్టినెజ్ గోల్ చేసే వరకు, అర్జెంటీనాకు అత్యుత్తమ అవకాశం 21వ నిమిషంలో, స్ట్రైకర్ జూలియన్ అల్వారెజ్ పెరువియన్ గోల్ కీపర్ కుడి పోస్ట్‌ను కొట్టాడు. గురువారం పరాగ్వేలో తన జట్టు 2-1 తేడాతో ఓటమి పాల్కెనట్లు మెస్సీ మరోసారి నిరాడంబరమైన ప్రదర్శన చేశాడు. మంగళవారం కూడా, ఈక్వెడార్ ఏడవ నిమిషంలో ఎన్నర్ వాలెన్సియా చేసిన గోల్‌తో కొలంబియాపై 1-0తో గెలిచింది, దీనిలో అతను గోల్ చేయడానికి ముందు ముగ్గురు ఆటగాళ్లను డ్రిబుల్ చేశాడు. ఈక్వెడార్ 34వ నిమిషంలో డిఫెండర్ పియరో హింకాపియేను రెడ్ కార్డ్‌తో కోల్పోయింది, అయితే విజయం కోసం ఆగిపోయింది.

## పాకిస్తాన్‌కు మరో షాక్ ఇచ్చిన భారత్?

పాకిస్తాన్ వేదికగా అంధుల టి20 ప్రపంచ కప్ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 3 వరకు నిర్వహించనున్నారు. ఈ టోర్నీని పాకిస్తాన్ వేదికగా నిర్వహిస్తున్న నేపథ్యంలో భారత్ నిరసన వ్యక్తం చేసింది. పాకిస్తాన్ వేదికగా ఈ టోర్నీ నిర్వహిస్తున్న నేపథ్యంలో భారత జట్టు దాయాది దేశంలో ఆడేందుకు భారత విదేశాంగ శాఖ ఒప్పుకోలేదు. ఈ మేరకు అనుమతిని నిరాకరిస్తూ తన నిర్ణయాన్ని వెల్లడిరచింది.. పాకిస్తాన్ దేశంలో నిర్వహిస్తున్న టోర్నీలో ఆడేందుకు భారత అంధ క్రికెట్ జట్టుకు క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం ముందుగానే వచ్చింది. అయితే భారతదేశం అక్కడికి పంపేందుకు విదేశాంగ శాఖ ఒప్పుకోలేదు.. ఫలితంగా భారత జట్టు ఆడకుండానే టి20 వరల్డ్ కప్ టోర్నీ పాకిస్తాన్ వేదికగా జరుగుతుంది.." భారత జట్టు పాకిస్తాన్ వెళ్లడానికి క్రీడా మంత్రిత్వ శాఖ ముందుగానే నిరభ్యంతర పత్రాన్ని అందించింది. అయితే దీనిని విదేశాంగ శాఖ ఖండిరచింది. ఎట్టి పరిస్థితుల్లోనూ మన జట్టు ఆటగాళ్లు పాకిస్తాన్లో పర్యటించకూడదని స్పష్టం చేసింది. దాయాది దేశంలో జట్టు ఆడకూడదని వెల్లడిరచింది. దీంతో మన జట్టు లేకుండానే ఈసారి టి20 వరల్డ్ కప్ జరుగుతుందని" భారత్ అంధుల క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్కైలేంద్ర యాదవ్ పేర్కొన్నారు. వచ్చేఏడాది పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ ట్రోఫీ నిర్వహణ కోసం పాకిస్తాన్ భారీగా ఏర్పాట్లు చేస్తోంది. మైదానాలను ఆధునికీకరిస్తోంది. ఈ నేపథ్యంలో తమ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా తాము పాక్ లో పర్యటించబోమని భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటికే ఐసీసీకి తేల్చి చెప్పింది. అంతేకాదు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ కూడా రద్దు చేయాలని ఒత్తిడి తీసుకురావడంతో.. ఐసీసీ ఇదే విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కు స్పష్టం చేసింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దయింది. అయితే చాంపియన్స్ ట్రోఫీ లో తాము ఆడాలంటే కచ్చితంగా హైబ్రిడ్ మోడ్ లో పోటీలు నిర్వహించాలని భారత్ కోరుతోంది. పాకిస్తాన్ దేశంలో ఇటీవల నిర్వహించిన ఆసియా కప్ లోనూ ఇదే విధానాన్ని అనుసరించారని.. ఇప్పుడు త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ లోనూ అదే పద్ధతిని పాటించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి కోరుతోంది. అంతేకాదు తమ జట్టు ఆడే మ్యాచ్ లు దుబాయ్ వేదికగా నిర్వహించాలని సూచిస్తున్నది. అయితే భారత్ వ్యక్తం చేస్తున్న డిమాండ్లను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఒప్పుకోవడం లేదు.. భారత ఆటగాళ్లకు భద్రత కల్పిస్తామని చెబుతోంది. అయితే ఈ మాటలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ఒప్పుకోవడం లేదు. ఇవి ఇలా జరుగుతుండగానే పాకిస్తాన్ వేదికగా జరుగుతున్న అంధుల ప్రపంచ కప్ నుంచి భారత్ ఎగ్జిట్ అవ్వడం చర్చకు దారి తీస్తోంది.. అయితే ఈ నిర్ణయాన్ని నెటిజన్లు స్వాగతిస్తున్నారు. భారత అంధుల క్రికెట్ జట్టు మంచి నిర్ణయం తీసుకుందని కొనియాడుతున్నారు.





## ముగిసిన రఫెల్ నాదల్ కెరీర్

స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫెల్ నాదల్ కెరీర్ ముగిసింది. డేవిస్ కప్‌లో నెదర్లాండ్స్ చేతిలో స్పెయిన్ ఓటమి పాల్కెంది. 2-1 తేడాతో నెదర్లాండ్స్ విజయం సాధించింది. తొలుత సింగిల్స్‌లో నాదల్‌కూ పరాజయం ఎదురైంది. అయితే, మిగతా రౌండ్లలో తన జట్టు గెలిచిఉంటే మళ్లీ ఆడే అవకాశం వచ్చి ఉండేది. కానీ, స్పెయిన్ ఓడిపోవడంతో నాదల్‌కు ఛాన్స్ దొరకలేదు. 22 గ్రాండ్‌స్లామ్‌ల విజేత నాదల్ వీడ్కోలు సమయంలో భావోద్వేగానికి గురయ్యాడు. దాదాపు 10 వేల మందికిపైగా అభిమానులు ప్రత్యక్షంగా నాదల్ ఆటను చూసేందుకు వచ్చారు. "ఇవాళ నా జీవితంలోనే అత్యంత భావోద్వేగమైన రోజు. ప్రొఫెషనల్ టెన్నిస్‌లో నా చివరి సింగిల్స్ మ్యాచ్ ఆడేశాను. చివరిసారిగా జాతీయ గీతాలాపన చేయడం ప్రత్యేకంగా అనిపిస్తోంది. నా కెరీర్‌లో ఎన్నో ట్కెటిళ్లు సాధించా. వాటన్నింటితో నన్ను గుర్తు పెట్టుకుంటారు. కానీ, చిన్న గ్రామం నుంచి వచ్చిన నన్ను ఓ మంచి వ్యక్తిగా గుర్తుపడితే చాలా ఆనందంగా ఉంటుంది. టెన్నిస్ కోచ్‌గా ఉన్న మా అంకుల్‌తో కలిసి నడవడం అదృష్టంగా భావిస్తా. ఎల్లవేళలా అండగా నిలిచిన మా కుటుంబానికి ధన్యవాదాలు చెబుతున్నా" అని నాదల్ వెల్లడించాడు.

# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.





# ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి ఒకేసారి ఇద్దరు హీరోయిన్లు

### ఆ ఇద్దరు భామలపై విరుచుపడ్డ నెటిజన్లు

సమంత, నయనతార ఇద్దరు టాప్ హీరోయిన్లే. ఇద్దరినీ తమ తమ అభిమానులు సౌతిండియా లేడీ సూపర్ స్టార్‌లుగా పిలుచుకుంటారు. అంత బాగానే ఉంది కానీ.. తాజాగా ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు టాప్ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో ఒకరు వెబ్ సిరీస్‌తో మరొకరు డాక్యుమెంటరీతో ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రెండిటికి పబ్లిసిటీ పీక్‌లో లభించిన రిజల్ట్ మాత్రం గొప్పగా రాలేదు. ఈ నేపథ్యంలోనే నెటిజన్లు ఈ ఇద్దరి భామలపై విరుచుకుపడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. సమంత మయోసైటిస్‌తో ఆవేదన చెందుతూ సోషల్ మీడియాలో హైలెట్‌గా నిలుస్తున్న సమయంలోనే 'సిటాడెల్ హనీ బన్నీ' సిరీస్‌తో ముందు కొచ్చింది. అయితే ఈ సిరీస్ పెద్దగా ఎలాంటి ఇంపాక్ట్ చూపలేక పోయింది. అనారోగ్య సమస్యలున్నా సమంత ఈ సిరీస్ కోసం ఫిజికల్‌గా ఎంతో కష్టపడి పోరాట సన్నివేశాలను చేసింది. కానీ, సమంత చేసిన ఫైట్స్ సీన్స్ కంటే ఇందులోని ఆమె వరణ్ ధావన్‌తో కలిసి నటించిన ఒకటిరెండు రొమాంటిక్ సన్నివేశాల గురించిన ప్రస్తావనే ఎక్కువగా జరిగింది. దీంతో కొందరు సమంతని పబ్లిసిటీ ఫుల్, రిజల్ట్ నిల్ అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న నయనతారకి కూడా సేమ్ పరిస్థితి ఏర్పడింది. ధనుష్ కాంట్రవర్సీతో అందరి దృష్టి ఆమెపై పడింది. ఈ నేపథ్యంలోనే ఆమె నెట్ ఫ్లిక్స్ డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' రిలీజ్ అయ్యింది. దీనికి పలు సెలబ్రిటీలు మద్దతు తెలిపిన క్రిటిక్స్, ఆడియెన్స్ మాత్రం తీసి అవతల పడేశారు. అసలు పెళ్లి క్యాసెట్‌ను ఓటీటీకి అమ్మాలన్న చీప్ ఆలోచన నయనతారకు ఎందుకు వచ్చిందని నెటిజెన్స్ ట్రోల్ చేస్తున్నారు.

# కేసు విచారణకు రాంగోపాల్ వర్మ డుమ్మా

### 25న విచారణ కావాలని మళ్లీ నోటీసులు



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. ఈ నేపథ్యంలో పోలీసులు వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అంతకుముందు తాను సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడు వర్మ. విచారణకు సహకరిస్తానని చెప్పిన వర్మ పోలీసులను వారం రోజుల గడువు కోరాడు. వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు గాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సిందిగా ఏపీ పోలీసులు వర్మకు నోటీసులు ఇవ్వగా.. మంగళవారం వర్మ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే అంతకంటే ముందే వర్మ ఏపీ హైకోర్ట్‌ను ఆశ్రయించి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే వర్మ క్వాష్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు వర్మ చేసిన వ్యాఖ్యల పట్ల పిటిషన్ కొట్టివేసింది. అలాగే అరెస్ట్ నుంచి తాము రక్షించలేమని వర్మ న్యాయవాదికి కోర్టు స్పష్టం చేసింది. ఏదైనా ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని సూచించింది.

# సుమంత్ పెళ్లి కామెంట్.. మీనాక్షి చౌదరి రియాక్షన్

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది. మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్-అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# ఇక థియేటర్ల ముందు నో సినిమా రివ్యూ

ఇటీవల కాలంలో థియేటర్ల ముందు యూట్యూబ్ ఛానళ్లు, కొందరు నెటిజన్లు రివ్యూలు ఇవ్వడం ఎక్కువైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ హడావుడి రివ్యూలు సినిమా ఫలితంపై ప్రభావం చూపిస్తున్నాయని తమిళ్ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఇలాంటి రివ్యూలను కట్టడి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. సినిమా సమీక్ష పేరుతో వ్యక్తిగత దాడులు.. విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని ఖండిస్తూ.. సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేసింది. రివ్యూలు ఈ ఏడాది విడుదలైన చాలా సినిమాలపై ప్రభావం చూపించాయి. వీటిలో ప్రముఖంగా ఇండియన్ 2, వెట్టైయాన్, కంగువపై పబ్లిక్ టాక్, యూట్యూబ్ ఛానెళ్లు ఇచ్చే విశ్లేషణలు ఎంతో ప్రభావం చూపించాయి. సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారుతున్న ఈ సమస్యను నివారించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలి. థియేటటర్ యజమానులు యూట్యూబ్ ఛానెళ్లను సినిమా థియేటర్ల ప్రాంగణంలోకి అనుమతించకూడదు. ఫస్ట్ డే.. ఫస్ట్ షో సమయంలో థియేటర్ల వద్ద పబ్లిక్ రివ్యూలను అనుమతించవద్దు. రివ్యూల పేరుతో నటీనటులు, దర్శకనిర్మాతలపై వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నాం. ఇకపై ఇలాంటివి చేస్తే ఒప్పుకునేది లేదని హెచ్చరించింది.



